# విద్యార్థి వెలుగు

Volume VII - Issue X - Oct 2024







## అవసరాలా ?
## లేక కోరికలా?

**వేటికి మన ప్రాధాన్యత?**







# సాధారణ జీవితం

సాధారణ జీవనం, తగ్గింపు స్వభావంతో బ్రతకడం అనేది మన పితరులు మనకు అందించిన విలువైన బోధనలు. ఈ విలువలు మన జీవితాలలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. అయితే, నేటి ఆధునిక ప్రపంచంలో, డబ్బు, సంపాదన, మరియు మెటీరియలిజం వంటి విషయాల ప్రభావంతో, అనేకమంది విశ్వాసులు తప్పుదారి పడుతున్నారు. ఈ లోకానుసారమైన కుయుక్తులను, ప్రలోభాలను మన జీవితాలలోకి రానీయకూడదు.

"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతి అవసరము తీర్చును" (ఫిలిప్పీ 4:19). ఈ వాక్యం మనకు దేవుడు మన అన్ని అవసరాలను తీర్చగలడని స్పష్టంగా తెలియజేస్తుంది. కాబట్టి, మన పితరులు వలె సాధారణ జీవనశైలిని అలవర్చుకొని, దేవునిపై పూర్తి విశ్వాసంతో జీవించడం చాలా ముఖ్యం.

ప్రొఫెసర్ ఇనాక్ గారి జీవితం విశ్వాసపూరిత జీవనానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. రిటైర్‌మెంట్ తరువాత, ఆయన ఒక హెబ్రోను సంఘం (జెహోవాషమ్మ)లో సేవకులకు ఏర్పాటు చేసిన ఇంటిలో జీవించారు. ఇది నిజమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

మన కోర్కెలు, ఆశలు మనల్ని మోసగించవచ్చు. కానీ, మన కోర్కెల వైపు కాకుండా, మనకు జీవితంలో నిజమైన విలువలు నేర్పిన, సిలువలో ప్రాణం పెట్టిన యేసుక్రీస్తు వైపు చూస్తూ బ్రతకాలి.

మన జీవితాలు మన తరువాత తరాలకు, ముఖ్యంగా విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి. వారిని మనం సరైన శిష్యులనుగా తర్ఫీదు చేయాలి. "అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది" అని చెప్పారు (మత్తయి 28:18). ఇది శిష్యులనుగా చేయమని యేసు క్రీస్తు మనకిచ్చిన ఆజ్ఞ కాబట్టి, మన కోర్కెల కంటే, మన అవసరాల కోసం ఆయన వైపు చూస్తూ, విశ్వాసంతో బ్రతకడం నేర్చుకోవాలి.

విద్యార్థులకు విశ్వాస ప్రమాణాలు మాత్రమే కాకుండా, ఒక విశ్వాసపూరితమైన జీవన శైలిని జీవించడం కూడా నేర్పాలి. అట్టి కృప, పరిశుద్ధాత్మ దేవుని సహవాసం, సన్నిధి ఆ మేరకు జీవించునట్లు మనకు సమృద్ధిగా అనుగ్రహించబడును గాక!

– దాసరి రాజేష్

# విద్యార్థి వెలుగు

Vol. VII - Issue X- Oct 2024

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Cyderabad
UESI PT TG Branch Sec.:
Mr.V Rajendra Prasad, Hyderabad
**Members:**
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad
Mr. S. Jayaraju, Hyderabad
Mr. Raja Sekhar Addanki, Cyderabad
Mrs. L.Vinodha, Sangareddy


## CONTACT DETAILS


The Editor, Vidyarthi Velugu
UESI Publication Trust - Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village,
Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Ph: 9491595765
Email: editorvv2018@gmail.com


**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

**Annual (Hard+Soft copy)**
Students -150/-
Graduates - 300/-
**For 3 Years (Hard+Soft copy)**
Students - 450/-
Graduates - 900/-
**Life (10 Years - Hard+Soft copy)**
Students & Graduates - 2000/-
**Overseas (10 Years - Soft copy)**
Students & Graduates - 2000/-

**Publication Trust Account**

| | |
|---|---|
| Name | - UESI PUBLICATION TRUST |
| Bank | - Canara Bank |
| A/C No | - **0624101037187** |
| Branch | - East Maredpally, Secunderabad |
| IFSC code | - CNRB0000624 |

Kindly inform the office after depositing amount. Ph. **8985482388**

**Please furnish the following details**
Address, Pincode, Phone Number, Mail Id, Payment Transaction Details

**THEMES:**

November - Maturity
December - Jesus Birth: A Divine Event

Please send your writeups on or before **10th of every month** to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విషయ సూచిక


| | |
|---|---|
| అవసరాలు vs కోరికలు | 4 |
| అవసరమైనవి–అనవసరమైనవి | 7 |
| Does God want me to be happy? | 12 |
| Siddipet | 15 |
| Reaching out the LGBTQ+ Community | 16 |
| దేవుని అనుగ్రహం | 20 |
| పాలికార్ప్ | 22 |
| ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (ఈఐ) | 25 |
| నీడ్స్ వర్సెస్ వాంట్స్ | 29 |


## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రన్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.

2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

**ప్రతి నెల ప్రార్థనాంశాలు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**

**- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్**



# అవసరాలు vs కోరికలు

నేటి సమాజంలో, వినియోగం యొక్క సుడిగుండంలో చిక్కుకోవడం చాలా సులభం. ప్రకటనలు, ప్రచారాలు మరియు సామాజిక మీడియా ద్వారా, మనం ఎల్లప్పుడూ కొత్త వస్తువులు, అనుభవాలు మరియు సేవలను కోరుకుంటున్నాం. ఈ కోరికల సుడిగుండంలో, మనం నిజమైన అవసరాలకూ, కోరికలకూ మధ్య వ్యత్యాసాన్ని కోల్పోతున్నాం. అవసరాలు మరియు కోరికల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి జీవితంలో ప్రాధాన్యతలను నిర్ణయించు కోవడం ముఖ్యం.

## ప్రాథమిక వ్యత్యాసం

మన జీవితంలో అవసరాలు, కోరికలు రెండూ ముఖ్యమైనవి. అయితే, వీటి మధ్య ఉన్న తేడాను గ్రహించడం చాలా ముఖ్యం.

అవసరాలు మనుగడకు అవసరమైనవి మరియు మానవ ఉనికికి ప్రాథమిక అవసరాలు. ఆహారం, నీరు, నివాసం మరియు దుస్తులు ఈ వర్గంలోకి వస్తాయి. అవి లేకుండా మనం మనుగడ సాధించలేం. మరోవైపు, కోరికలు మనకు కావలసినవే అయినా, అవసరాలు కావు. అవి మన జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి కానీ అవి లేకుండా మనం జీవించగలం. విలాసవంతమైన కారు లేదా క్రొత్త స్మార్ట్‌ఫోన్‌ను కలిగి ఉండటం ఈ వర్గంలోకి వస్తాయి.

## అవసరాలుగా మారే కోరికలు

మన జీవితాలలో 'అవసరం' మరియు 'కోరిక' అనే రెండు పదాల మధ్య సరిహద్దు అస్పష్టంగా ఉంటుంది. ఎందుకంటే, కాలక్రమేణా సాంకేతిక పురోగమనం మరియు సామాజిక ప్రభావాలు మన అవసరాలను పున:నిర్వచించాయి. ఒకప్పుడు కోరికగా ఉండేవి నేడు అనివార్యమైన అవసరాలుగా మారిపోయాయి.

ఉదాహరణకు, స్మార్ట్‌ఫోన్లు తీసుకుందాం. ఒకప్పుడు విలాసవంతమైన వస్తువుగా ఉన్న స్మార్ట్‌ఫోన్లు, నేడు మన జీవితాల్లో విడదీయరాని భాగమైపోయాయి. కమ్యూనికేషన్, సమాచారం, వినోదం, వ్యాపారం మరియు అనేక ఇతర అంశాలలో స్మార్ట్‌ఫోన్‌లు మనకు అవసరమైన సాధనాలుగా మారాయి. ఇంటర్నెట్ కనెక్షన్

కూడా ఇదే విధంగా మారింది. ప్రారంభంలో, ఇంటర్నెట్‌ను ఒక ఆసక్తికరమైన ప్రయోగంగా చూసినా, ఇప్పుడు ఇది మన జీవనం మరియు పనిలో అత్యంత అవసరమైన వనరుగా మారింది.

### అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ నిర్వహణ

మనం జీవితంలో అవసరాలను, కోరికలను తీర్చుకోవడానికి డబ్బును ఉపయోగిస్తాము. కానీ అవసరాలు మరియు కోరికలు మధ్య నిష్పక్షంగా ఆర్థిక పరిమితులు లేకపోతే ఆర్థిక అస్థిరతకు దారి తీసే ప్రమాదం ఉంది. ఎంత డబ్బు ఉంటే సరి పోతుంది? ఎప్పుడు మనం సంతృప్తి చెందుతాము? ఈ ప్రశ్నలకు సమాధానం కనుగొనడానికి బడ్జెట్ మరియు ప్రణాళిక ప్రాముఖ్యతను తెలుసుకోవాలి.

బడ్జెట్ నిర్వహణ అంటే మన ఆదాయం, అవసరాలు, కోరికలను బేరీజు వేసి, ప్రతి వస్తువుపై ఎంత ఖర్చు చేయాలి, ఎంత పొదుపు చేయాలని నిర్ణయించడం. ఇది మన అవసరాలకు అనుగుణంగా డబ్బును నిర్వహించడానికి సహాయ పడుతుంది.

ఆనందం, సంతృప్తి మన కోరికలన్నింటినీ తీర్చు కోవడంపై ఆధారపడి ఉండదు. ఎంత డబ్బు సంపాదిస్తే అంత సంతృప్తి చెందుతామని చాలా మంది భావిస్తారు. కానీ అది నిజం కాదు. రాక్‌ఫెల్లర్ లాంటి ధనవంతులు కూడా ఎప్పటికీ సంతృప్తి చెందలేదు. ఎంత డబ్బు సరిపోతుందని అడిగినప్పుడు, "ఇంకా కొంచెం ఎక్కువ" అని బదులిచ్చాడు.

కాబట్టి, సంతృప్తిని డబ్బుతో కొనడం సాధ్యం కాదు. మన కోరికలను నియంత్రించుకోవడం, అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం, మరియు జీవితంలోని నిజమైన విలువలను గుర్తించడం మనకు నిజమైన సంతృప్తిని కలిగిస్తుంది.

### సంతృప్తి ఒక అరుదైన లక్షణం

సంతృప్తి అనేది ఒక అద్భుతమైన లక్షణం. మనం ఏ స్థితిలో ఉన్నా, ఆ స్థితిలో సంతృప్తిని కనుగొనడం నేర్చుకుంటే, మన జీవితం సంతోషకరమవుతుంది. పౌలు తిమోతితో, "నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను" అని అంటాడు.

సంతృప్తి మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. అది మన మనస్సుకు శాంతినిస్తుంది. సంతృప్తితో కూడిన దైవభక్తి మనకు అత్యంత ముఖ్యమైన లాభాన్ని అందిస్తుంది – అది మన హృదయాన్ని దేవునికి దగ్గరగా తీసువెళ్తుంది.

అంతేకాకుండా, పౌలు తిమోతిని "మనమీ

| లక్షణం | అవసరాలు | కోరికలు |
|---|---|---|
| నిర్వచనం | మనుగడకు అత్యవసరమైనవి | మనుగడకు మించి కలిగి ఉండాలనే ఆశ |
| సమయం | సమయానికి తీర్చబడాలి | కొంత సమయం ఆగవచ్చు |
| ఫలితం | తృప్తి, విశ్వాసం | హృదయం నొచ్చును (సామె 13:12) |
| దేవుని చిత్తం | దేవుడు క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును | దేవుడు ప్రతి కోరిక తీర్చకపోవచ్చు |
| ఖర్చు | అవసరాల కొరకు ఖర్చు చేయవచ్చు | ప్రార్థించి ఖర్చు చేయాలి, అప్పుల పాలు కాకూడదు |
| స్వరూపం | ప్రాథమికమైనవి | జీవన విధాన నాణ్యతను పెంచుతాయి |
| మార్పు | మార్పులేనివి | వ్యక్తులను బట్టి, లోక ప్రభావాన్ని బట్టి, సమయాన్ని బట్టి మారుతూ ఉంటాయి |
| పొదుపు | భవిష్యత్తు కోసం పొదుపు చేయాలి | పొదుపు చేయలేము |
| ఫలితాలు | తీర్చబడకపోతే పర్యవసానాలు ఉంటాయి | తీర్చబడకపోతే అసంతృప్తి ఉంటుంది |
| ఖర్చు | ఆదాయములో ఎక్కువ భాగం ఖర్చు చేయవచ్చు | అవసరాలు తీరిన తర్వాత మిగిలిన ధనంతో ఖర్చు చేయడానికి ప్రార్థించాలి |
| జీవనశైలి | సాధారణ జీవనశైలి | విలాసవంతమైన కోరికలను బైబిల్ తిరస్కరిస్తుంది |
| ధనం | ధనం అవసరం | ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము |

ఈ పట్టిలో అవసరతలకు, కోరికలకు ఉన్న తేడాను గమనించవచ్చు

లోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొని పోలేము" అని గుర్తుచేస్తాడు. మన జీవితంలో మనకు ప్రాథమికంగా అవసరమైనవి అన్నవస్త్రాలు మాత్రమే. వాటితో తృప్తి పొందుతూ జీవించడం మన లక్ష్యం కావాలని తిమోతిని కోరుతాడు. అంటే, దేవుని సహాయంతో మనకు అవసరమైన దానిని పొంది సంతోషించడం నేర్చుకుంటే అధికమైన కోరికలకు బానిసలు కాకుండా జీవించగలుతాం.

ఈ దృక్పథం నేటి సంస్కృతికి పూర్తిగా భిన్నమైనది. ఆధునిక సమాజం ఎల్లప్పుడూ "ఎక్కువ" కోసం ఆరాటపడుతుంది. ఎక్కువ డబ్బు, ఎక్కువ వస్తువులు, ఎక్కువ సౌకర్యాలు సంపాదించే పోరాటంలో సంతృప్తి అనే భావన కనుమరుగైపోయింది. ఎంత ఎక్కువ ఉన్నా, ప్రజలు తమ కోరికలను తీర్చుకోలేకపోతున్నారు. పౌలులా కాకుండా, వారు తమ కోరికలను అవసరాలుగా భావించడంతో అసంతృప్తి ఒక అనంతమైన చక్రంగా మారింది.

పౌలు "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి" అని కూడా స్పష్టంగా తెలియ జేసాడు. మనం సంతృప్తిని పొందకుండా, ధనాన్ని పొందటానికి ఎల్లప్పుడూ ప్రయత్నించడం ద్వారా మనము విశ్వాసాన్ని కోల్పోయి శోధనలో, దురాశలో మరియు అవివేకంలో పడిపోతాము.

## ఆధునిక ప్రకటనలు అసంతృప్తికి ఆజ్యం పోస్తు న్నాయి

మనం ఆన్‌లైన్‌లో సర్ఫింగ్ చేస్తున్నా, వీధిలో వెళ్తున్నా లేదా టీవీ చూస్తున్నా, బిల్‌బోర్డ్‌లు, వాణిజ్య ప్రకటనలు మరియు పాప్-అప్ ప్రకటనలు, సోషల్ మీడియా ఫీడ్‌లు మన దృష్టిని ఆకర్షించడానికి పోటీ పడుతున్నాయి.

ఈ ప్రకటనలు ఎప్పటికప్పుడు క్రొత్త గాడ్జెట్‌లు, లగ్జరీ వస్తువులు మరియు అసాధ్యమైన ఆనందాన్ని ప్రోత్సహించడంతో "నా దగ్గర లేనిది బంగారం, నా దగ్గర ఉన్నది మట్టి" అనే ఉద్దేశం చాలా మందిలో పెరుగుతోంది. ఈ తికమక మనల్ని మన దగ్గర ఉన్న దాని విలువను గుర్తించకుండా చేస్తుంది. అసంతృప్తి ఉన్న మనం ఎల్లప్పుడూ మరింత కోరుకుంటూ, మన దగ్గర లేని దాని కోసం పరుగులు తీస్తుంటాం.

ప్రపంచం 'అవసరం' యొక్క నిర్వచనాన్ని మార్చి, విలాసాన్ని అవసరంగా చూపుతోంది. విలాసాల జీవితం మనల్ని తాత్కాలికంగా తృప్తిపరచవచ్చు, కానీ నిజమైన ఆనందం, సంతృప్తిని ఇవ్వలేదు.

బైబిల్ మనలను సాధారణ జీవనశైలి కలిగి ఉండాలని బోధిస్తుంది. అందుకు యేసుక్రీస్తే మంచి మాదిరి. ఆయన తన జీవితం ద్వారా కనీస అవసరాలతో సంతోషంగా ఎలా జీవించవచ్చో చూపించాడు. ఆయన మనలను అసంతృప్తి మరియు అహంకారాన్ని విడిచిపెట్టి, ప్రేమ, సేవ మరియు కరుణకు ప్రాధాన్యతనిస్తూ జీవించమని కోరాడు.

## ముగింపు

ప్రతి ఒక్కరిలోనూ కోరికలు ఉంటాయి. కొత్త బట్టలు, అందమైన ఇల్లు, ఖరీదైన కారు, ప్రయాణాలు - జీవితంలో మనకు ఇష్టమైనవి కోరడం సహజం. కానీ ఈ కోరికలకు, మన జీవితానికి నిజంగా అవసరమైన వాటికి మధ్య తేడాను గుర్తించడం చాలా ముఖ్యం. మనల్ని తాత్కాలికంగా తృప్తిపరచే వాటిని 'అవసరాలు'గా భావించడం సరికాదు.

డబ్బు, వనరులు అందుబాటులో ఉండడం వల్ల మనసుకు వచ్చిన ప్రతి కోరికను స్వాగతిస్తూ ఖర్చు చేయకూడదు. మనం కోరికలకు, అవసరాలకు తేడా గుర్తిస్తూ దేవుడు మన అవసరాల కంటే 'ఎక్కువ' వనరులను ఇస్తూ ఉంటే, ప్రార్థనా పూర్వకముగా కోరికలను తీర్చమని ప్రభువుని అడగాలి.

లోకం ఉచ్చులో పడి, ఇతరులతో పోల్చుకుంటూ కోరికలను తీర్చుకోవాలని ఆశించడం సరైన పద్ధతి కాదు. దేవుని వాక్యానికి అనుగుణంగా, ఆయన భక్తుల జీవితాలను మాదిరిగా తీసుకొని జీవించాలి.

అప్పుడు, దేవుడు తన ఐశ్వర్యంతో క్రీస్తు యేసునందు మన ప్రతి అవసరమును తీరుస్తాడు. ఆయన మన అవసరాలను తీర్చడమే కాకుండా, మన హృదయాలను నిజమైన సంతోషం, సంతృప్తితో నింపుతాడు.

– సురేష్ అర్జా, హైదరాబాద్



# అవసరమైనవి - అనవసరమైనవి

## సాధారణ జీవన శైలితో కూడినవి

అది 2009 సంవత్సరం, భీమవరంలో యం.టెక్ పూర్తి చేసుకొని యంగ్ గ్రాడ్యుయేట్‌గా ఉద్యోగంలో, పరిచర్యలో తొలి అడుగులు వేస్తున్న రోజులవి. సొంత ఊరికి దూరంగా, కొత్త జీవితం. నా అవసరాలకు, కోరికలకు సరిపడా డబ్బు. ఎవరికీ లెక్క చెప్పాల్సిన అవసరం లేదు. ఎలాగైనా జీవించవచ్చు. అయితే, ఆ సమయంలో నేను కలిసిన ఒక కుటుంబం నా జీవితంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఆ కుటుంబమే డా. ప్రభుదాసు బాబు మరియు కాంత శ్రీ గార్ల కుటుంబం.

ప్రభుదాసు గారు డాక్టర్‌గా, కాంత శ్రీ గారు లెక్చరర్‌గా పనిచేసేవారు. నేను చాలా తరచుగా వారి ఇంటికి వెళ్ళేవాడిని, నాకంటే చాలా ఎక్కువ సంపాదించేవారు. మంచి జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నా, అనవసరమైన వస్తువులతో ఇంటిని నింపుకోలేదు. వారిని, వారి ఇంట్లో వస్తువులను గమనించినప్పుడు "అవసరమైన వస్తువులు" మరియు "అనవసరమైన వస్తువులు" గురించి నాకు అర్థమైంది. వారి సాధారణ జీవనశైలి నన్నెంతగానో ఆకట్టుకుంది. "జీవిస్తే వారిలాగా జీవించాలి" అని అన్పించింది. అంతటి సాధారణ జీవనశైలి దేవుడు యుఇయస్‌ఐకి ఇచ్చిన వరం. అలాంటి వ్యక్తులు యుఇయస్‌ఐ పరిచర్యలో ఉండటం మనకెంతో దీవెనకరం, మాదిరికరం.

మనం సొంత ఇంటిని నిర్మించుకుని అందులో ఉత్తమమైన వస్తువులతో అలంకరించుకోవాలని కోరుకుంటాం. కానీ, ఒక వస్తువును కొనుగోలు చేసే ముందు "ఇది నిజంగా అవసరమా? కాదా?" అని ప్రార్థనలో అడగాలని కాంతశ్రీ అక్క చెప్పిన మాటలు నా మనసులో ఇప్పటికీ నిలిచిపోయాయి.

ఇంకా, "చేతులలో సత్తువ ఉన్నంత వరకు వాషింగ్ మెషిన్ వద్దు ప్రభువా" మరియు "ఒంట్లో సత్తువ ఉన్నంత వరకు పనిమనిషి వద్దు ప్రభువా!" అని ప్రార్థించాను అని చెప్పగానే నేను ఆశ్చర్యపోయాను. "ఇవ్వు ప్రభువా!" అని అనేవారిని చూశాము కాని "వద్దు ప్రభువా!" అని అనేవారిని చూడటం చాలా ఆశ్చర్యం.

అవసరమున్న, లేకున్న ఇల్లంతా వస్తువులతో, ఒళ్ళంత నగలతో, బీరువాలను బట్టలతో, కిచెన్‌లను సామానులతో నింపే రోజులలో... "అవసరమైతేనే ఇవ్వండి" అనే ఆలోచన ఎంతో ఆధ్యాత్మికమైనది అనిపించింది.

నాకు తెలిసి రిటైరయ్యే వరకు ఆ ఇంట్లోకి ఏసి రాలేదు, ఏసి కారు రాలేదు. మెత్త మెత్తని సోఫాలు రాలేదు. నాలుగు సోఫాలాంటి చెక్క కుర్చీలే దర్శనమిచ్చేవి. (కొనలేక కాదు, అవసరం లేక కొనలేదు). నిజము చెప్పాలంటే వారు ఖరీదైన, బ్రాండెడ్ బట్టలు వేసుకోవడం, ప్రతి దానికి మ్యాచింగ్ వేసుకోవడం, వేలకు వేలు పెట్టి పట్టు చీరలు కట్టుకోవడం, ఖరీదైన నగలు వేసుకోవడం,



**అభద్రత భావంలో నుండి అనుసరించే విధానం వస్తుంది. అందుచేత ఎదుటివాడి దగ్గర ఉంది, నాకు కూడా కావాల్సిందే అనే ధోరణి అవసరమున్న, అవసరము లేకున్న మన చేత ప్రతి దానిని కొనిపిస్తుంది, మనకు ప్రతిది కావాలినిపిస్తుంది.**

ఇంట్లో ఖరీదైన వస్తువులు కలిగియుండడం నేను చూడలేదు. ఈ రోజుకి కూడా ఆ కుటుంబం అదే మాదిరిని చూపిస్తున్నారు.

అలాని, నేను వారి జీవితములో పిసినారితనాన్ని చూడలేదు. సాధారణ జీవనశైలిని చూశాను. ఎవరైనా ఇంటికి వెళ్తే వారు పట్టించుకునే విధానం అద్భుతముగా ఉంటుంది. వారు శ్రేష్ఠమైన సమయం ఇచ్చేవారు, శ్రేష్ఠమైన భోజనం పెట్టేవారు, శ్రేష్ఠమైన సలహాలు ఇచ్చేవారు. ఆ ఇంట్లో నుండి బయటకు రాబుద్ధి కాదు అంటే నమ్మండి. ఒక మాటలో చెప్పాలంటే, "వారు మమ్మల్ని రాజ బిడ్డల్లా చూస్తారు".

### 1. మన సహవాసాలు

ఈ రోజుల్లో, మన సహవాసంలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్‌లో విపరీతమైన ఒక ధోరణి కనిపిస్తోంది. తమ అవసరాలకు, కోరికలకు తేడా తెలియకుండా రెంటిని కలిపేసి, అవసరమైన, లేకున్న కొత్త వస్తువులను కొనుగోలు చేయడం, ఎక్కువ సామాగ్రిని చూసి గర్వంగా ఫీలవ్వడం సర్వసాధారణమైంది.

వారి స్థాయిని, స్తోమతను మరచి, తమకు మించి ఖర్చు పెడుతున్నారు. అప్పులు చేసి మరీ తిప్పలు తెచ్చుకుంటున్నారు. గ్రాడ్యుయేట్స్ 'ఈఎమ్ఐ'లలో తలమునకలు అవుతున్నారు. ఎంత ఖరీదైనది, బ్రాండెడ్ ఒంటిమీద ఉంటే అంత క్రేజ్. ఎన్ని గ్యాడ్జెట్స్ ఉంటే, ఎంత త్వరగా పాత దానిని మార్చి క్రొత్తది తెచ్చుకుంటే అంత గొప్పలా భావించి, తప్పుడు జీవనశైలికి అలవాటుపడుతున్నారు. ఎదుటివారికుంది, నాకు లేదు అనే బాధ, భయం రోజురోజుకి పెరిగిపోతుంది.

ఈ ధోరణికి ప్రధాన కారణం అభద్రతా భావం. సహజముగా లోకంలో అనుసరించే విధానం ఈవిధంగా ఉంటుంది. అభద్రత భావంలో నుండి అనుసరించే విధానం వస్తుంది. అందుచేత ఎదుటివాడి దగ్గర ఉంది, నాకు కూడా కావాల్సిందే అనే ధోరణి అవసరమున్న, అవసరము లేకున్న మన చేత ప్రతి దానిని కొనిపిస్తుంది, మనకు ప్రతిది కావాలినిపిస్తుంది.

ఈ తప్పుడు జీవనశైలి దీర్ఘకాలంలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్‌కు విపరీత నష్టాన్ని కలిగిస్తుంది. డబ్బును అనవసరంగా ఖర్చు పెట్టడం వల్ల వారి ఆర్థిక స్థితి చాలా బలహీనపడుతుంది. అప్పుల ఊబిలో చిక్కుకుని వారి భవిష్యత్తు దెబ్బతినడానికి అవకాశం ఉంది.

**ఈ పరిస్థితి నుండి బయటపడటానికి మనం కొన్ని సూచనలను పాటించవచ్చు**

* నీకున్న దానితో సంతృప్తి పడటం నేర్చుకోవాలి. అవసరమున్న, లేకున్న ప్రతిదానిని కోరుకోవడం మానేయాలి.
* తమ స్థాయిని, స్తోమతను గుర్తుంచుకొని ఖర్చు పెట్టడం నేర్చుకోవాలి. అవసరమైన వస్తువులకే ఖర్చు పెట్టి, అనవసరమైన వస్తువులను కొనుగోలు చేయకుండా ఉండాలి.
* తప్పుడు జీవనశైలిని విడిచిపెట్టి సరైన ఆలోచనలు, సరైన జీవనశైలిని అలవర్చుకోవాలి.

### 2. మనమెవరిమి?

మనం లోక పోకడలు, మర్యాదల నుండి వేరు చేయబడిన వారమని, క్రీస్తు ప్రభువుకు చెందిన వారమని, ఆయన రక్తంలో కడుగబడినవారమని అర్థం చేసుకోవడం ముఖ్యం.

"లోకం మన దగ్గరి నుండి నేర్చుకోవాలి, మన వైపు చూడాలి. అంతేకాని, మనం లోకం నుండి నేర్చుకునేది ఏమి లేదు, మనం లోకం వైపు చూడాల్సింది ఏమిలేదు." - ఈ విషయం కొంత కఠినంగా అనిపించవచ్చు, కానీ దాని లోతును గ్రహించడం ముఖ్యం. మనం క్రీస్తులో ఉన్నాం, ఆయన మాకు మార్గనిర్దేశం చేస్తాడు. మనం లోకం వైపు చూడటం ద్వారా, మన విశ్వాసాన్ని బలహీనపరచు కోవడానికి, లోకానికి అనుగుణంగా మారడానికి అవకాశం ఉంది.

"మనం లోకానికి ఉప్పు, వెలుగైయున్నాము" అనే సత్యాన్ని గుర్తుంచుకోవడం అత్యంత ముఖ్యం. జాన్ స్టాట్ గారి మాటలు ఈ అంశాన్ని బలపరుస్తాయి, "లోకంలో తప్పు ఏముందని మనం అడగకూడదు. అది ఇప్పటికే నిర్ధారణ అయ్యింది. బదులుగా ఉప్పు మరియు కాంతికి ఏమి జరిగిందని మనం అడగాలి." మనం లోకం నుండి వేరై, లోకం మీద ప్రభావం చూపించాలి. మనం లోకంలోని భాగంగా ఉండి, దాని ప్రభావం కిందకు వెళ్ళకూడదు.

1 కొరింథీ 10:31, "మీరు భోజనము చేసినను, పానము చేసినను, మీరేమి చేసినను దేవుని మహిమ కోసం చేయుడి". మన జీవితంలో ప్రతి చిన్న విషయం కూడా దేవునికి మహిమను తీసుకురావాలి. ఆ విధంగా మనం మిగతా లోకానికి ఉదాహరణగా నిలుస్తాం.

"చచ్చిపోయిన తిమింగలం ప్రవాహంతో పాటు కొట్టుకొని పోతుంది. బ్రతికిన చిన్న చేప ప్రవాహమునకు ఎదురీదుతుంది. లోకంతో పాటు కొట్టుకుపోయే వారమైతే చచ్చిన తిమింగలముతో సమానం. ఎదురీద గలిగితే బ్రతికిన చేపలం." మనం క్రీస్తులో బ్రతికి, ఆయనను అనుసరించాలి, లోకానికి ఎదురీద గలగాలి.

### 3. మన విశ్వాసము

మన జీవితంలో విశ్వాసం అనేది ఒక కీలకమైన అంశం. మనం ఎవరిని, ఏమి విశ్వసిస్తున్నామనేది మన జీవితం, మన ఆలోచనలు, మన చర్యలను ప్రభావితం చేస్తుంది. కానీ, మన విశ్వాసం ఎక్కడ ఉండాలి? ఆయన ఇచ్చే వస్తువులు, సుఖాలు, సౌకర్యాలపైననా, లేక ఆయన మీదనేనా?

**మొదటిది, దేవుడు మన అవసరాలను తీరుస్తాడు అనే విశ్వాసం:**

లూకా 12:22-31 వచనాలలో, "మీరు - ఏమి తిందుమో, అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో, అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి. ఇవి మీకు కావల సియున్నవని మీ తండ్రికి తెలియును." అని యేసుక్రీస్తు స్పష్టంగా చెబుతున్నాడు. పరలోకపు తండ్రి మన అవసరాలను పట్టించుకుంటాడు కాబట్టి, మనం ఆందోళన చెందకూడదు. లోకం అవసరాలను, కోరికలను వెదకుతుంది, కానీ మనం దేవుని రాజ్యమును వెదకాలి.

రోమా 14:17లో, "దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది" అని ఉంది. మన మనస్సు అంతా నీతి, సమాధానం, ఆనందం వైపు ఉండాలి.

**రెండవది, మన విశ్వాసం దేవుని మీదనే ఉండాలి, ఆయన ఇచ్చే వాటి మీద కాదు:**

యోహాను 2:23-24 వచనాలలో, యూదులు యేసు చేసిన సూచక క్రియలను చూసి, చాలామంది ఆయనను విశ్వసించారు, కానీ ఆయన తనను వారి వశము చేసుకొనలేదు. "విశ్వాసం ఉంచాల్సింది ఆయన మీదనే, ఆయన చేసే సూచక క్రియల మీద కాదు."

యోహాను 6:26 లో, యేసు, "మీరు సూచనలను చూచుట వలన కాదు కాని రొట్టెలు భుజించి తృప్తి పొందుట వలననే నన్ను వెదకు చున్నారు" అని చెప్పాడు.

స్వస్థతలు, సూచక క్రియలు, లేదా భౌతిక వస్తువుల కోసం దేవుణ్ణి వెంబడించేవారిని ఆయన అంగీకరించడు. మనం విద్యార్థులుగా, గ్రాడ్యుయేట్లుగా, మనం ఆయనను వెంబడించాలి, ఆయనను విశ్వసించాలి. మన అవసరాలు, కోరికలు, వస్తువుల కంటే ఆయనకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### మన లక్ష్యం ఏమిటి?

దేవుని రాజ్యము కోసం, నీతి, సమాధానం, పరిశుద్ధత, పరిశుద్ధాత్మ యందలి ఆనందం (రోమా 14:17), మరియు అక్షయమైన జీవితం (యోహాను 6:27) కోసం ఆయనను వెంబడించాలి. సి.ఎస్.లూయిస్ చెప్పినట్లు, "దేవుని రాజ్యమును లక్ష్యంగా పెట్టుకుంటే పరలోకాన్ని, భూమిని పొందుకుంటాము. అదే లోకాన్ని లక్ష్యంగా పెట్టుకుంటే ఏది పొందలేం."

కాబట్టి, మన విశ్వాసం దేవుని మీదనే ఉండాలి. ఆయన ఇచ్చే వాటి కంటే ఆయనను ప్రేమించాలి మరియు ఆయనను అనుసరించాలి. అప్పుడే మనం నిజమైన సంతోషాన్ని మరియు శాంతిని కనుగొంటాము.

### 4. మన ఆనందము

మన జీవితాలలో ఆనందం ఎంతో ముఖ్యమైనది. కానీ, మనం ఎక్కడ, ఎలా ఆనందాన్ని వెతుకుతున్నాం? మనం ఆనందాన్ని కోల్పోయే వాటి మీద ఆధారపడకూడదని సి.యస్. లూయిస్ అంటాడు. "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పు దును ఆనందించుడి" అని ఫిలిప్పీ 4:4 వచనం చెబుతుంది.

ఆనందం అంటే ఏమిటి? మనం దాన్ని ఎలా పొందగలం? ఆనందం అనేది ఉనికి యొక్క స్థితి. అంటే, మనం ఎవరో, ఏమై ఉన్నామనే దానితో సంబంధం కలిగి ఉంటుంది. సంతోషం అనేది సంఘటనలు, వస్తువులు వంటి బాహ్య కారణాలతో సంబంధం కలిగి ఉంటుంది.

దేవుని నుండి వచ్చే ఆనందం, మనం ఏమై ఉన్నామనే దానిని బట్టి వస్తుంది. అంటే, మనం దేవుని పిల్లలం అని తెలుసుకున్నప్పుడు, ఆయన ప్రేమలో ఉన్నప్పుడు మనకు ఆనందం కలుగు తుంది. దీనికి, వస్తువులు లేదా ఈవెంట్స్ అవసరం లేదు. మరోవైపు, లోకం నుండి వచ్చే ఆనందం మనకు ఏమి ఉన్నాయనే దానిని బట్టి వస్తుంది.

అయితే, నిజమైన ఆనందం, శాశ్వతమైన ఆనందం, దేవునితో సంబంధం ఉన్నప్పుడు, ఆయనలో ఉన్నప్పుడు మాత్రమే వస్తుంది. "ఎటువంటి పరిస్థితులలోనైనా, ఏమి ఉన్నను, లేకున్నను, అవసరాలు తీరిన, తీరకపోయిన ఆయన ఉంటే ఆనందం, ఆయనలో ఉంటే ఆనందం. ఆయనతో సంబంధం ఆనందం, ఆయనతో సహవాసం ఆనందం" (రోమా 8:35).

శ్రమ, బాధ, హింస, కరువు, వస్త్రహీనత, ఉపద్రవం, ఖడ్గం వంటి ఏ పరిస్థితుల్లోనైనా క్రీస్తు ప్రేమ మనల్ని వదలదు. "ఆయనతోనే ఆనందం, ఆయనతోనే సంతోషం".

### 5. మనమేమి చెయ్యాలి?

"మన గురించి మనం ఏమి నమ్ముతామో అదే మనము" అని సి.యస్.లూయిస్ అంటాడు. 1 పేతురు 2:9లో మనకు ఇవ్వబడిన పేర్లు - ఏర్పరచబడిన వంశం, రాజులు, యాజక సమూహం, పరిశుద్ధ జనము, దేవుని సొత్తు. మనం వీటిని నమ్ముతాం. చీకటి నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి వచ్చిన ఈ నమ్మకాలకు అనుగుణంగా బ్రతకడానికి మనం కొన్ని కీలకమైన అంశాలను గమనించాలి.

#### 1. జాగ్రత్త, మేలుకో!

మన జీవితంలో, ప్రత్యేకంగా మన ఆలోచనలు మరియు చర్యలపై జాగ్రత్తగా ఉండాలి.

#### ఎ) కన్నులతో జాగ్రత్త:

మత్తయి 6:22-23 ప్రకారం, మన దేహానికి దీపం కన్ను. కన్ను చెడిపోతే, మొత్తం దేహం చీకటిమయమవుతుంది. మత్తయి 18:9లో, "నీ కన్ను అభ్యంతర పరచిన యెడల దాని పెరికి నీ యొద్ద నుండి పారవేయుము" అని చెప్పబడింది. ఇది చాలా కఠినమైన మాట అయినప్పటికీ, మన కన్నులను నియంత్రించుకోవడం అంతర్గతంగా పరిశుద్ధతని కాపాడుకోవడానికి అవసరం.

"మన కన్నులతో కఠినమైన నిబంధన చేసు కుందాము. కంటికి కన్పించిన ప్రతిదానిని కొనకుండ, తేటగా ఉండే కన్నుల నిమ్మని" ప్రార్థిద్దాం. మన కన్నుల ద్వారా అవసరమైనవి, అనవసరమైనవి (కోరికలు) తేటగా చూచునట్లు ప్రభువు సహాయం కోరుదాం.

#### బి) ఆన్‌లైన్ షాపింగ్, ఆఫర్లు, డిస్కౌంట్లు, షాపింగ్ మాల్స్:

ఈ కాలంలో మనలో చాలామందికి ఫోన్ ఒక

విగ్రహంగా, ఆన్‌లైన్ షాపింగ్ హారితిలా మారింది. ఏదో ఒకటి కొనకపోతే నిద్రపట్టని పరిస్థితి. 'వన్ ప్లస్ వన్' ఆఫర్లు, భారీ డిస్కౌంట్లను చూస్తే మన మొహాలు వెలిగిపోతాయి. మనం షాపింగ్ మాల్స్‌లోకి వెళ్ళినప్పుడు, అవసరం లేని వస్తువుల ను కొనుగోలు చేయకుండా జాగ్రత్త వహించాలి లేకపోతే ఇంట్లో షెల్ఫ్‌లు ఎన్నో అనవసరమైన వస్తువులతో నిండిపోతాయి.

## 2. పోల్చుకోకు

మనం ఎప్పుడూ మన చుట్టూ ఉన్నవారితో మనల్ని పోల్చుకోవడం మానేయాలి. పొరుగువారితో, ధనవంతులతో, సహ విద్యార్థులతో/ఉద్యోగులతో పోల్చుకోవడం వల్ల మనం నిరుత్సాహపడటం, అసంతృప్తి చెందడం జరుగుతుంది. "వెలుగునకు, చీకటితో ఏమి పొత్తు" అనే బైబిల్ వాక్యం (2 కొరింథీ 6:14) మనకు స్పష్టంగా చెబుతుంది. దేవుని స్వభావం మరియు ప్రపంచపు స్వభావం ఒకేలా ఉండవు. వస్తువుల పట్ల మోజు లేకపోవటం క్షేమం. మనం ఎవరితో పోల్చుకోకుండా, మనం ఉన్న స్థితిలో సంతృప్తి చెందాలి.

## 3. గుర్తు పెట్టుకో

* మనం దేవునికి లెక్క అప్పచెప్పవలసిన వారం.
* దేవుడు వృధాను ఒప్పుకోడు.
* దేవుడు దురాశపరులను తృప్తిపరచడు.
* దేవుడు మనకు అవసరమైనవి అనుగ్రహించు వాడు.
* మనం దేవుని తరుపున ప్రతినిధులం.

మనం ఈ విషయాలను గుర్తుంచుకున్నప్పుడు, మనం దేవుడిచ్చిన వాటికి కృతజ్ఞతతో ఉంటాం, దురాశను వదిలిపెడతాం.

## 4. ప్రశ్నించుకో

కొనుగోలు చేయాలనుకునే ప్రతి వస్తువు విషయంలో కొన్ని ప్రశ్నలను మనం వేసుకోవాలి:

* ఈ వస్తువు అవసరమా? కోరికనా?
* ఈ వస్తువు నా స్థాయికి సరిపోయేదేనా?
* ఈ వస్తువు లేకపోతే కష్టమా?
* ఈ వస్తువు ఉండటం ఇతరులకు మాదిరియేనా?
* ఈ వస్తువు కోసం అప్పు చేస్తున్నానా ?

ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతున్నప్పుడు, మనకు నిజంగా ఏమి అవసరమో తెలుసుకుంటాం, అనవసరమైన వాటిని వదిలిపెడతాం.

## 5. ఆయన యందే

మన జీవితంలో నిజమైన సంతోషం, సంతృప్తి, సమాధానం, సద్భక్తి దేవుని దగ్గర మాత్రమే లభిస్తాయి. ఇవి ఏవి కూడ వస్తువులను బట్టి రావు. ఆయన యందే ప్రతి అవసరం తీర్చబడును.

## ముగింపు

మనం జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళలో ఒకటి దురాశ. ఇంట్లో వాడని వస్తువులు, వాడని గిన్నెలు, వాడని బట్టలు, వాడని చీరలు ఉంచుకోని మరల కొత్తవి కొంటున్నాము అంటే "దురాశ పరులమే". "కాబట్టి జాగ్రత్త... దురాశ గర్భము ధరించి పాపమును కంటుంది, పాపము పరిపక్వమై మరణమును కంటుంది" దురాశ అనే విష బీజాన్ని మన మనసులో నాటితే, అది పాపం అనే చెట్టుగా పెరిగి, చివరికి మరణం అనే ఫలితాన్ని ఇస్తుంది.

కాబట్టి, మనం మన డబ్బును ఎలా ఖర్చు చేస్తున్నామో ఆలోచించాలి.

*సేవకు ఎంత?*
*అవసరాలకు ఎంత?*
*కోరికలకు ఎంత?*
*సంతోషాలకు ఎంత?*
*సరదాలకు ఎంత?*
*అనవసరమైన వస్తువులకు ఎంత?*
*బట్టలకు, చెప్పులకు, కాస్మొటిక్స్‌కు ఎంతెంత?*

అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా మనం మన ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చు మరియు మన జీవితంలో నిజమైన సంతోషాన్ని కనుగొనవచ్చు.

అంతేకాకుండా,

*అవసరమైనవి చూచి, అనవసరమైనవి విడిచి,*
*ఆడంబరాలకు దూరంగా,*
*అర్థవంతమైన జీవితం జీవిద్దాం!*
*సంపదను వెతుక్కుంటూ,*
*సమయాన్ని వృథా చేయకుండా,*
*సాధారణ జీవనశైలికి నాంది పలుకుదాం!*

– యం. గాలెయ్య, భీమవరం



# DOES GOD WANT ME TO BE HAPPY?

The answer to the question, "Does God want me to be happy?" is an absolute yes. Randy Alcorn, in his book 'Happiness', addresses the misconception that happiness is a negative, secular word.

**This misunderstanding arises for two primary reasons:**

1. Many people believe that joy and happiness are infinitely different concepts - where joy is seen as spiritual and lasting, while happiness is considered worldly and temporary.
2. There exists a philosophy that the material world is intrinsically evil, and therefore, happiness derived from material things is also considered evil.

## Joy and Happiness: A False Dichotomy

Joni Erickson Tada, a biblical thinker and author, provides an insightful reflection on Psalm 68:3:

"May the righteous be glad and rejoice before God; may they be happy and joyful."

In her devotional, she writes:

"We are often taught to be careful of the difference between joy and happiness. Happiness, it is said, is an emotion that depends upon what "happens". Joy by contrast, is supposed to be enduring, stemming deep from within our soul and which is not affected by the circumstances surrounding us…I don't think God had any such hair-splitting in mind. Scripture uses the terms interchangeably along with words like delight, gladness, blessed. There is no scale of relative scriptural values applied to any of these. Happiness is not relegated to fleshly minded sinners nor joy to heaven-bound-saints".

## The Material World: Not Intrinsically Evil

Another reason happiness is viewed with suspicion in Christian circles is the belief that the material world is evil. However, the Bible does not teach that material things are inherently sinful. It is the human heart that is sinful beyond cure. When God created the material universe, He declared it good (Genesis 1:31).

1 Timothy 6:17 reminds us that God provides everything for our enjoyment:

"…who richly provides us with everything to enjoy."

Similarly, Psalm 104 speaks of God's abundant provision for all living creatures. Even the material goods given to Paul by the Philippian church were described as an aroma pleasing to God. The doctrine of bodily

resurrection and the promise of a new Earth demonstrate that material things are not evil but are part of God's good creation.

## How Can We Be Happy?

If God truly wants us to be happy, how can we pursue happiness in a way that aligns with His will? Here are some biblical principles for pursuing happiness.

### 1. Pursue Happiness Through God's Provisions in the Right Way

We must pursue happiness by making use of God's provisions in the appropriate time, place, and method. For instance, I once saw a person suffering from back pain who refused to use a chair for comfort during a Bible study. He believed that using the chair made him seem less spiritual to others. While this is a small example, many people hesitate to enjoy God's resources in the right way because of similar misconceptions.

Some people avoid seeking God's blessings in areas like education, marriage, or career, mistakenly believing that these are "secular" pursuits. However, God provides these blessings for our happiness. An elder once advised me to start praying for my marriage in accordance with God's will and timing. Later, during a quiet time in Scripture, I came across the story of Abraham seeking a wife for Isaac. This led me to pray more earnestly for a godly marriage. Through God's provision, I was able to marry joyfully and continue to enjoy the blessings of marriage.

The devil and his worldly system often lure us into making unwise decisions by tempting us to meet our needs in the wrong way, at the wrong time, or with the wrong motives. For example, someone seeking joy might turn to drugs (the wrong provision), engage in premarital sex (the wrong time), or pursue an extramarital affair (the wrong place). Scripture, however, commands us to experience such pleasures in the right context, such as sexual intimacy within marriage.

We should pursue the pleasures of knowledge, godly marriage, and serving through jobs and ministry in a manner that honours God.

### 2. Distinguish Between Needs and Wants

Learning to differentiate between needs and wants is crucial for pursuing happiness. While the Israelites wandered in the desert, God provided manna daily. However, those who didn't trust God's provision and hoarded more than they needed found that the excess spoiled. Similarly, while material blessings meet our needs, loving them more than God leads to idolatry. These improper wants become burdens that steal our happiness.

Although there is no clear-cut distinction between needs and wants, biblical guidance can help us discern the difference. If something good leads us away from God or causes anxiety, it may be an undue want. For example, food in the right quantity brings happiness, but overeating can lead to discomfort and unhappiness.

**A simple questionnaire can help us discern our needs from our wants.**

1. Is my want consistent with biblical values?
2. Will satisfying this need or want bring glory to God and result in happiness?
3. Could pursuing this need or want harm myself or others?

4. Is my desire motivated by trust in God or a lack of faith?

### 3. Redeemed Believers Can Enjoy Happiness More Fully.

Even unregenerate people can enjoy God's resources to some extent. They can appreciate the rain, food, laughter, friendships, and family, as God's grace extends to all creation. However, their happiness is limited by sin. C.S. Lewis writes:

"Those whose happiness is confined to only the gifts of God instead of Him are like ignorant children who find enjoyment in making mud pies because they can't imagine what is meant by the offer of a holiday at the sea."

In contrast, a believer's relationship with God elevates their happiness. As they draw closer to God, the beauty of creation becomes brighter. What was once a "mud pie" is transformed into a delicious dessert, fully enjoyed at the celebratory table of God's goodness.

### 4. Material Blessings Should Lead Us to Seek Lasting Happiness in Christ.

Material blessings serve as a foretaste of the deeper, lasting happiness found in Jesus Christ. Created things are meant to lead us to delight in God. The problem arises when we seek more happiness in creation than in the Creator.

In Acts, Paul says:

"…We are bringing you good news, telling you to turn from these worthless things to the living God, who made the heavens and the earth and the sea and everything in them. Yet he has not left himself without testimony: He has shown kindness by giving you rain from heaven and crops in their seasons; he provides you with plenty of food and fills your hearts with joy."

God's blessings should inspire us to seek Him, not just the gifts He provides. Robert Crofts wrote:

"Let these earthly pleasures and felicities excite and encourage us to thankfulness, to all duties of virtue and piety, to look higher to their fountain, to God Himself, to Heaven, to love and enjoy in Him, to contemplate His infinite goodness, love, beauty, sweetness, glory, and excellency."

### 5. Jesus Christ: The Source of Supernatural Happiness

Jesus Christ is not only the giver of joy - He is joy itself. His happiness was to please His Father and make us eternally happy. To this end, He served, suffered, and sacrificed. Supernatural joy becomes ours when we follow His example of serving others and making them happy.

Paul and Silas, despite being imprisoned and wounded, sang songs of joy. This supernatural joy cannot be explained by science or psychology. It is a joy reserved for those who imitate Christ and live to make others happy.

### Conclusion

As Christians, we are called to enjoy natural happiness through God's material provisions and supernatural happiness by becoming like Christ in serving others. Let us embrace the joy God has planned for us by using His provisions in the right way and drawing closer to Him through His gifts.

**Reference:**

'Happiness' by Randy Alcorn

**- N Ch V Krishnamacharyulu,**
**Hyderabad**

# SIDDIPET








## General Information

**Student population:** 70000 (Approx.)

**No. of Colleges: 122 (**Junior Colleges: 69, Degree Colleges: 29, B.Ed: 2, Polytechnic: 2, Engineering: 1, Medical: 3, Other Colleges: 16)

**EU Students:** Boys: 18, Girls: 8

**EGF Families:** 8 **Single Men:** 4,

**Single Women:** 1

## A brief introduction to Siddipet

Siddipet is a regional town and educational center named after the Siddis, an African community in India. "Siddhi+Pet" means market, indicating the historical presence of the Siddis in the Hyderabad state. Siddipet, located in Siddipet district, is famous for its spiritual attractions, including ancient temples, mosques, and churches. Historical monuments like Lal Kaman and Burj are also found here. The natural beauty of the region is enhanced by the Yerra Cheruvu and Komati Cheruvu, tributaries of the Manjeera River, that flow through the area. Siddipet district is carved out of erstwhile Medak district and includes parts of Karimnagar and Warangal districts. The district shares boundaries with Karimnagar, Sircilla, Medak, Medchal, Hanmakonda, Yadadri, Kamareddy, and Jangoan districts. It comprises 26 mandals and 3 revenue divisions. Siddipet has a variety of higher education institutions. Since 2018, it has its own government medical college, which was inaugurated in 2023.

## Religions in Siddipet

Hinduism: 87.39%; Islam: 11.68%; Christianity: 0.91%; Jains: 0.01%

## Challenges

1. Low number of graduates and families.
2. Lack of visionary students, graduates, and families.
3. Strong belief systems, superstitions, and idolatry among students.
4. Adherence to traditions and cultures.

## Praising Points

1. For His faithfulness towards the state-focused district of Siddipet.
2. For His protection and guidance in the lives of all EU and EGF members throughout the last academic year
3. For the prayer walks conducted throughout the Siddipet District.
4. For the camps and programs conducted in Siddipet District, including EC, DTC, Mini DTC, LTC, and Vision and Mission programs, as well as DPC 1 & 2.
5. For the planned Siddipet District Year plan for the 2024-25 academic year and the formation of the Siddipet EU & EGF committees.

## Prayer Points

- For the successful implementation of the Siddipet District Year Plan 2024-25.
- For the regularity and effectiveness of all EU and EGF's Bible studies and MPC's.
- For the spiritual growth and academic excellence of students.
- For graduates to strike a balance between ministry, job, and family responsibilities.
- For graduates to take ownership of the ministry and be committed to its growth.
- Visionary students, graduates, and families may come to revenue divisions.
- For the outreach efforts in Dubbaka, Cheriyal, and Mulugu to be fruitful.
- For staff, Bro Shiva's ministry, travel, health, and future settlement.
- For Staff Bro Srinivas, Sis Usha, and their daughter, Tessi Sterret. Pray for their ministry, travel, and health.
- For a fruitful and impactful ministry this academic year.

- K.Nagi Reddy, DIstrict Incharge



# Reaching out the LGBTQ+ Community

## The Current Scenario of LGBTQ+ Studies in India

In India, studies on sexual relationships and the sociology of sexual orientation have not yet become mainstream themes for academic research. Universities and research institutions generally restrict inquiries related to sex and any semiological aspects on their websites. However, societal and legal developments are slowly opening up new possibilities for the LGBTQ+ community.

The 2009 Delhi High Court verdict was a significant turning point as it recognized an individual's right to sexual choice by annulling Section 377 of the Indian Penal Code. Despite this legal acknowledgment, societal attitudes did not shift rapidly. Nevertheless, discussions around sexual preference are gaining momentum due to rapid socio-cultural changes. Urbanization, migration, and differences in the sex ratio are often identified as factors influencing sexual choice, though no concrete scientific evidence has been found linking pathological causes to sexual preference. There is a pressing need to study the relationship between sexual differences and the transitional nature of Indian society.

## Estimating LGBTQ+ Populations

It is challenging to estimate how many people are engaged in homosexual activities. It is commonly assumed that around 3% of men may engage in same-sex relations at least once in their lifetime, and globally, it is estimated that no more than one-seventh of the male population [1] has been involved in such activities. In the U.S., among men aged 15 to 44, approximately 6% have engaged in oral or anal sex with another man at some point in their lives [2]. In total,

about 2% to 4% of men are estimated to be involved in same-sex orientation in various forms.

### Legal Protections and Historical Context

In India, it is now a crime to comment negatively or speak against the LGBTQ+ community, especially since the Supreme Court legalized same-sex marriages. Historically, certain cultures and religions have accepted and even institutionalized same-sex love and relationships [3] [4]. For example, Hinduism does not treat homosexuality as a sin [6], and in 2009, the Hindu Council of the UK declared that 'Hinduism does not condemn homosexuality' [7]. Sikhism also does not emphasize sexual orientation and celebrates diversity within its established practices. Sikh wedding ceremonies are non-gender-specific, allowing for the possibility of same-sex marriages.

However, many countries and belief systems criminalize homosexuality, with severe punishments in some predominant Islamic nations like Yemen, Iran, Mauritania, Nigeria, Qatar, Saudi Arabia, Afghanistan, Somalia, Sudan and United Arab Emirates [8]. Major religions such as Judaism, Christianity, and Islam traditionally forbid homosexuality, though some sects (excluding Islam) have begun to offer partial acceptance to the LGBTQ+ community.

### Rejection and Homelessness in the LGBTQ+ Community

A study in the U.S. found that gay, bisexual, and other sexual minorities are more likely to face rejection by their families. Approximately 40% of homeless youth in the U.S. identify as LGBTQ+, highlighting the challenges they face due to their sexual orientation [9] [10].

### Understanding LGBTQ+: What Does It Mean?

The LGBTQ+ community encompasses a wide range of identities, including:

- **Lesbian (L):** Women who are sexually attracted to other women.
- **Gay (G):** Men who are sexually attracted to other men.
- **Bisexual (B):** Individuals attracted to both men and women.
- **Transgender (T):** Individuals whose gender identity differs from the sex assigned at birth.
- **Queer/Questioning (Q):** An umbrella term for those who don't fit into traditional gender or sexuality norms.

**In addition to these, people may identify with different sexual orientations, such as:**

- **Heterosexual:** Individuals who are sexually attracted to the opposite sex, meaning men are attracted to women and vice versa. These individuals are often referred to as straight.
- **Pansexual:** People who experience sexual attraction toward individuals of any gender, including those who are transgender, trans sexual and eunuch etc. Pansexual individuals are attracted to people regardless of gender identity or sex.
- **Asexual:** Individuals who experience little to no sexual attraction toward others. However, they may still experience romantic attraction

or emotional connections, even if they do not have a desire for sexual relationships.

### What Does the Bible Say About LGBTQ+ Sexual Orientation?

The Bible condemns all sexual relations other than heterosexual ones. God's design for relationships, as described in Genesis 1:26-27, is between a man and a woman, as seen when He created Eve for Adam.

**Key Bible verses addressing same-sex relations include:**

- God condemns same-sex relations (Leviticus 18:22; 20:13; Deuteronomy 23:1).
- Homosexuality was one of the sins contributing to the destruction of Sodom and Gomorrah (Genesis 18:20; 19:4-8).
- In the New Testament, Paul describes same-sex relations as being against nature (Romans 1:24-27) and states that those who practice such things will not inherit the kingdom of God (1 Timothy 1:9-10; Jude 1:7).
- God condemns other sexual practices (besides heterosexual relations), including altering one's gender or sex from what was assigned at birth.

However, while the Bible condemns same-sex relations, it does not condemn LGBTQ+ individuals as people. God created all humans in His image and likeness, and Christ died for all, including the LGBTQ+ community.

### How Can We Understand the LGBTQ+ Community?

The Bible teaches that all people, regardless of their sexual orientation, are made in God's image and likeness. LGBTQ+ individuals' sins are considered no different than other sins mentioned in Scripture (1 Corinthians 6:8-11). Every mention of LGBTQ+ practices in the Bible is grouped with other sinful practices that God condemns (1 Timothy 1:9-10).

**To better understand the LGBTQ+ community, Christians should:**

- Pray for an open heart and mind to listen to the experiences and struggles of LGBTQ+ individuals.
- Engage with Christian intellectuals who offer varying views on LGBTQ+ issues.
- Read both secular and Christian perspectives on LGBTQ+ topics.
- Visit organizations that provide services to the LGBTQ+ community from a Christian perspective.

Understanding is an ongoing process, and we must approach this community with love, empathy, and an open heart.

### How to Reach Out to the LGBTQ+ Community for Christ

The separation between God and humanity began with Adam and Eve's disobedience (Genesis 3:6-7), and LGBTQ+ sexual orientation is a result of humanity's fallen nature. When Jesus was asked about a man born blind, He responded that neither the man nor his parents had sinned but that God's works might be displayed in him (John 9:1-3). This shows that LGBTQ+ individuals should not be judged for their orientation but reached with the message of Christ's love.

**Key principles for reaching the LGBTQ+ community include:**

- We are not against LGBTQ+ in-

dividuals but rather against their sexual practices. It's important to emphasize that Christ died for all, including the LGBTQ+ community (John 3:16).

- Christ corrected people's practices and intentions, such as with the Pharisees and Sadducees, but He always loved the sinners. He hated the sin, not the sinner.
- We must accept and love LGBTQ+ individuals and the community, as Jesus' teachings focus on love, acceptance, and inclusivity (Matthew 22:37-40; Luke 10:25-37).
- In the New Testament, God commanded Philip to share the Gospel with the Ethiopian Eunuch (Acts 8:26-39), showing that God's love extends to all, including LGBTQ+ individuals.
- We can reach the LGBTQ+ community through unconditional love and acceptance, just as Christ demonstrated to us (Romans 5:6, 8).

## Conclusion

Whoever accepts Christ as their Savior, including LGBTQ+ persons, becomes a child of God's kingdom (John 1:12). The Bible acknowledges diversity in gender and sexuality (Isaiah 56:4-5, Galatians 3:28). However, after accepting Christ, believers are called to leave behind their old sinful lives, including any sexual desires or orientations that contradict Scripture. Before preaching the Gospel to LGBTQ+ individuals, we must accept them as they are, share what Christ has done for humanity, and demonstrate the love of Christ (Mark 12:31).

## References:


1. Centers for Disease Control and Prevention (CDC). HIV/AIDS among Men Who Have Sex with Men.
2. Between Men - HIV/STI Prevention for Men Who Have Sex with Men. Page 3.
3. Boswell, John (2005). "Christianity, Social Tolerance, and Homosexuality". University of Chicago Press.
4. Dynes, Wayne; Donaldson, Stephen (1992). Asian Homosexuality. Routledge, p. 207.
5. Carpenter, Edward (1914). Intermediate Types Among Primitive Types: A Study in Social Evolution. New York: Mitchell Kennerley.
6. Haggerty, George (2000). Gay Histories and Cultures. Routledge, p. 438.
7. "Hinduism Does Not Condemn Homosexuality." Retrieved from Rediff on 3 July 2009. Accessed 22 August 2015.
8. Bearak, Max, and Cameron, Darla (2016). Here are the 10 Countries Where Homosexuality May Be Punished by Death. The Washington Post.
9. Poonawalla, Tehseen (2015). Politics: Entrepreneur, Life Coach, and Student of Indian Mythology. First published 01 July 2015.
10. NDTV (2012). World AIDS Day: India Records Sharp Drop in Number of Cases. Retrieved from NDTV on 01 December 2012.



**- Dr. Sasidhar (Simeon),**
**Graduate, Varanasi EGF.**


He moved to Uttar Pradesh as a Tentmaker in 2009 from Andhra Pradesh. Currently, he works as a mathematics teacher in Varanasi, Uttar Pradesh. He married Lavanya in 2015 and they are blessed with two children, Darshan and Darshika. The family is actively involved in Varanasi EU and EGF ministry and Dr. Sasidhar also serves as the CNC Secretary, UESI - UP.



సాక్ష్యం

# దేవుని అనుగ్రహం

**నా** పేరు సౌజన్య. నేను ఒక హిందూ కుటుంబంలో జన్మించాను. నిజామాబాద్‌లోని గిరిరాజ్ కాలేజీలో డిగ్రీ చదివే సమయంలో యుఇయస్ఐ పరిచయం అయ్యింది. నిజామాబాద్ ఇయులో రక్షింపబడి, దేవుని ఆశీర్వాదం, అక్క వాళ్ల ప్రేమను బట్టి నేను ఆత్మీయంగా ఎదిగాను.

### విద్య మరియు వృత్తి

డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, సిరిసిల్లలో బి.ఎడ్ పూర్తి చేసి, తిరిగి నిజామాబాద్‌కు వచ్చాను. అక్కడ ఒక ఎన్‌జిఓ (హెచ్ఐవి/ఏయిడ్స్)లో ఉద్యోగం చేస్తూ, విద్యార్థుల మధ్య పరిచర్య చేయడానికి దేవుడు కృప చూపాడు.

### సామాజిక సేవలో

డిస్టెన్స్‌లో యం.ఏ (సోషల్ వర్క్) పూర్తి చేశాక, మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కౌన్సిలర్‌గా (హెచ్ఐవి/ఏయిడ్స్) కాంట్రాక్ట్ ఉద్యోగం వచ్చింది. ఈ ఉద్యోగంలో నేను హెచ్ఐవి రోగులకు కౌన్సిలింగ్ చేస్తూ, వారికి సువార్త తెలియజేయడానికి దేవుడు సహాయం చేశాడు.

ఆ రోజుల్లో నా రూమ్‌మేట్స్ ఇద్దరు ప్రేమ సంబంధాల వల్ల ఇబ్బంది పడినప్పుడు, వారిని ఆ కష్టాల నుండి బయటపడేలా చేయడానికి దేవుడు నన్ను వాడుకున్నాడు. ఈ అనుభవాలు నాకెంతో సంతోషాన్ని కలిగించాయి.

### సవాళ్ళలో దేవుని సహాయం

మా కుటుంబంలో మా నాన్న దేవుని నమ్మేవాడు కాదు. ఆయన మద్యానికి బానిసయ్యాడు. ఇక నాకు ఉన్న ఒక అక్క మానసిక వ్యాధితో బాధపడేది. ఈ కష్టాల మధ్య మా అమ్మ నాకు అండగా నిలిచింది. తాను కూడా దేవుని నమ్ముతూ, మా ఇంట్లో సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రార్థించేది. మా నాన్న మరణించినప్పుడు, మా ఊర్లో ఉన్న కులం ముందుకు వచ్చి, క్రైస్తవ సమాధి మాత్రమే చేస్తామని స్పష్టం చేశాం. ఆ సమయంలో దేవుడు నాకు ధైర్యాన్ని ఇచ్చి, మనోధైర్యంతో నిలబడటానికి సహాయం చేశాడు.

### వివాహం: ప్రార్థనలకు సమాధానం

నాకు వివాహం ఆలస్యం అవ్వడంతో మా సంఘ కాపరి కూడా నా వివాహ విషయమై బాధపడి, కన్నీళ్ళు కారుస్తూ ప్రార్థించేవారు. నిజామాబాద్‌లో ఉన్న సీనియర్ గ్రాడ్యుయేట్స్ అన్న, అక్క వాళ్ల ద్వారా నాకు ప్రపోజల్ వచ్చింది.

నాన్న లేకపోవడంతో, మా బంధువులకు ప్రపోజల్ గురించి చెప్పినప్పుడు, వారు అది

కులాంతర వివాహమని ఆమోదించలేదు. ఈ పెళ్ళి చేసుకుంటే పెళ్ళికి రామని చెప్పారు. నేను వివాహం కోసం దేవుని సన్నిధిలో ప్రార్థిస్తుండగా, ఆయన నా ప్రార్థనలకు సమాధానమిచ్చాడు. నా మౌనధ్యాన సమయంలో, “నా నిమిత్తమును, సువార్త నిమిత్తమును ఇంటినైనను అన్నదమ్ముల నైనను అక్క చెల్లెండ్రనైనను తల్లిదండ్రులనైనను పిల్లలనైనను భూములనైనను విడిచినవాడు... రాబోవు కాలంలో నూరంతలుగా పొందుతారు” అని మార్కు 10:29-30 వచనాల ద్వారా దేవుడు మాట్లాడినప్పుడు, ఆయన చిత్తానికి అనుగుణంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నాను.

తర్వాత దేవుడు మా బంధువుల మనసు మార్చడంతో వారు కూడా పెళ్లికి అంగీకరించారు. నా వివాహ విషయంలో, నా తల్లిదండ్రులుగా బోధన్, నిజామాబాద్, కామారెడ్డి, బాన్సువాడ గ్రాడ్యుయేట్స్ ఎంతగానో సహకరించారు. 2015, జనవరి 28న యం.నాగేశ్వర్‌తో నా వివాహం జరిగింది.

## దేవుని అద్భుతం

వివాహమైన సంవత్సరంలోనే దేవుడు మాకు బహుమానంగా పాల్ అగస్టీన్ అనే బాబును ఇచ్చాడు. రెండవ ప్రెగ్నెన్సీలో, ఏడవ నెలలో బి.పి అధికం కావడంతో వల్ల బిడ్డ కడుపులోనే మరణించింది. నేను మరణపు అంచుల వరకు వెళ్ళిన సమయంలో, “స్వస్థబుద్ధి కలిగి విశ్వాసము, ప్రేమ, పరిశుద్ధతల యందు నిలకడగా ఉంటే, శిశు ప్రసూతి ద్వారా ఆమె రక్షింపబడును” అని 1 తిమోతి 2:15 ద్వారా క్వయిట్ టైంలో దేవుడు మాట్లాడి నన్ను బ్రతికించాడు. దేవుడు మాకు మరోసారి తన కృపను చూపి మరొక బిడ్డను బహుమానంగా ప్రసాదించాడు. పాప పుట్టిన పది రోజుల తరువాత, వైద్యులు ఆమె ఎడమ చేయి పనిచేయకపోవచ్చని అన్నారు. కానీ దేవుని పాదాల చెంత కలసి ప్రార్థించడంతో దేవుడు అద్భుతంగా పాప చేయి బాగుచేసాడు.

## గురుకుల ఉద్యోగం: నిరాశా నిస్పృహల మధ్య ఆశాకిరణం

నా భర్త నాగేశ్వర్, నేను మద్నూర్ (కామారెడ్డి జిల్లా) లో ఉంటూ, తాను ప్రైవేట్ టీచర్‌గా, నేను కౌన్సిలర్‌గా భద్రత లేని ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీక్షలు రాసేవాళ్ళం. 2017, 2018లో గురుకుల టీచర్ పోస్టుకు నా భర్త 1:2లో సెలెక్ట్ అయ్యి 1:1లో రాకపోవడంతో ఎంత నిరాశ, నిస్పృహల్లో ఉన్నప్పుడు దేవుడు ఆదరిస్తూ వచ్చాడు. 2023లో మళ్లీ మేము పరీక్షలకు సిద్ధం అయ్యాము.

2017 నుండి 2024 వరకు మద్నూర్‌లో ఉండి, బిచ్‌కుందా, మద్నూర్, జుక్కల్, డెగ్లూర్ ప్రాంతాల్లో పరిచర్య చేస్తూ, కొంతమందికి దేవుని పరిచయం చేయడానికి ఆయన సహాయం చేశాడు. 2023లో కాంట్రాక్టు జాబ్ చేస్తూనే తక్కువ సమయంలోనే పరీక్షలకు సిద్ధమయ్యాను. నా భర్త నాగేశ్వర్ కూడా ట్యూషన్లు చెప్తూ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవన్న కారణంతో ఎన్నో సార్లు అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ, రిజల్ట్ కోసం నిరంతరం ప్రార్థనలు చేశాం.

నా జీవితంలో గురుకుల రిజల్ట్ వచ్చే ముందు, ఉద్యోగంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నాను. అన్‌రీచ్డ్ టార్గెట్స్, పై అధికారుల ఒత్తిడితో పాటు, సహోద్యోగులతో ఉన్న ఇబ్బందులు భరించలేక ఉద్యోగం మానేయాలని అనిపించింది. కానీ ఇంకా ఎక్కువ ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఆ నిర్ణయం తీసుకోలేదు. ఇలాంటి సమయంలో, అర్హురాలిని కానప్పటికీ దేవుడు తన కృపను బట్టి నాకు ఉద్యోగం ఇచ్చాడు. నాకు మాత్రమే కాకుండా, నా భర్తకు కూడా మంచి మార్కులతో ఉద్యోగం వచ్చింది.

## కృతజ్ఞులం

ఉద్యోగం కోసం ప్రార్థించినప్పుడు, “రెండు చేపలు, ఐదు రొట్టెలు ఐదు వేలమందికి పంచడం” ద్వారా మాట్లాడిన వాగ్దానం నిజమైంది. దేవుడు మా ఇద్దరికి ఒకేసారి గురుకుల (TGT) ఉద్యోగం ఇచ్చిన దేవాది దేవునికి స్తుతులు. మమ్మల్ని ప్రేమించి, మా కొరకు ప్రార్థించిన గ్రాడ్యుయేట్స్ అందరికీ మేము ఎంతో కృతజ్ఞులం. మా కుటుంబ జీవితంలో, ఉద్యోగ జీవితంలో ఆయన చేసిన అనేక మేలులకు దేవునికే మహిమ, ఘనత!

# సంఘ చరిత్ర - హతసాక్షులు

# పాలికార్ప్

## (క్రీ.శ. 69- 155)



"86 ఏళ్లుగా నేను క్రీస్తుకు సేవ చేశాను, ఆయన నాకు ఏ కీడు చేయలేదు. నా రాజును, నా రక్షకుని ఎలా దూషించగలను?"

క్రైస్తవులు దేవుళ్లకు బలి ఇవ్వడాన్ని నిరాకరించడం వల్ల ఆదిమ సంఘాన్ని ఆనాటి రోమన్ సామ్రాజ్య ప్రభుత్వం మరియు సమాజం వారిని ద్వేషించాయి. వారి విశ్వాసాన్ని నిరాకరించని వారిని మరణ శిక్షకు గురిచేసేవారు. ఈవిధమైన దాడులలో అనేక మంది క్రైస్తవులు ప్రాణాలు కోల్పోయారు.

అరేలియస్ చక్రవర్తి పరిపాలనలో స్మూర్నలోని క్రైస్తవులలో కొందరు వారి విశ్వాసము నిమిత్తమై హతసాక్షులయ్యారు. యేసే వారి రాజని, ఆయన మాత్రమే వారు ఆరాధించు ఏకైక వ్యక్తియని సాక్ష్యమిచ్చేవారు. ఆవిధంగా సాక్ష్యమిచ్చేవారిని మరణశిక్షకు గురిచేసేవారు.

**పరిచయం**

సెయింట్ పాలికార్ప్ అని కూడా పిలువబడే పాలికార్ప్ (క్రీ.శ 69 – 155), ఆధునిక టర్కీలోని ఇజమీర్ (Izmir) నగరం లోని స్మూర్నకు (Smyrna) చెందిన క్రైస్తవ బిషప్. స్మూర్న సంఘాన్ని ఎంతో జ్ఞానంతోనూ, అధికారంతోనూ నడిపించాడు, ప్రభువును ప్రత్యక్షంగా చూశాడు. ఎక్కువగా విభేదాలను మరియు తప్పుడు బోధనలను పరిష్కరించడానికి ఆనాటి సంఘాలలో వాడబడ్డాడు. ఆ దినాలలో మార్సీయన్ అను వ్యక్తి పాత నిబంధన లోని దేవుడు మరియు యేసు తండ్రి భిన్నమైన వారని బోధించుటను పాలికార్ప్ తీవ్రంగా ఖండించాడు.

ఆయనను 'అపొస్తులుల తండ్రి' అని కూడా పిలుస్తారు ఎందుకనగా అతడు క్రీస్తు యొక్క శిష్యులలో ఒకడైన యోహాను యొక్క శిష్యుడు మరియు ఆదిమ క్రైస్తవ సంఘంలోని ఇతర ముఖ్యమైన వ్యక్తులకు సుపరిచితుడు. వీరిలో అతని బాల్య మిత్రుడు ఇరేనియస్ మరియు తూర్పు కాథలిక్ చర్చిలో అతని సహచరుడు అయిన అంతియోకియాకు చెందిన ఇగ్నేషియస్ ఉన్నారు.

అతని రచనలలో ఫిలిప్పీయులకు రాసిన ఒక లేఖ ఉంది, దీనిలో అతడు అపొస్తలుడైన పౌలును ప్రస్తావించాడు. వీటిలో కొన్ని భాగాలు కొత్త నిబంధన మరియు అపోక్రిఫా పుస్తకాలలో కనిపిస్తాయి. పౌలును ఆ పుస్తకాల రచయితగా గుర్తించడానికి పాలికార్ప్ లేఖను బైబిల్ పండితులు ప్రామాణికంగా ఉపయోగించారు.

క్రీ.శ. 155లో రోమన్ సామ్రాజ్యం చేత పాలికార్ప్ ఒక నేరస్థుడిగా తీర్పుతీర్చబడి ఉరి తీయబడ్డాడు. అతడు స్మూర్నలో క్రీస్తు కొరకు హతసాక్షి అయిన 12వ వ్యక్తి. అతని మరణం క్రైస్తవ సంఘ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యమైన సంఘటన.

పాలికార్ప్ క్రీ.శ.69లో టర్కీలో జన్మించి

> ఆయన నాకెన్నడునూ ఏ కీడు చేయలేదు. నన్ను రక్షించిన నా రాజును నేనెలా దూషింతును?'

ఉండవచ్చు అని చరిత్ర చెబుతుంది. అతను యేసు ప్రభువు యొక్క శిష్యుడైన యోహాను శిష్యుడు, యోహాను సంఘ పెద్దగా పత్రికలను, ప్రకటన గ్రంథాన్ని రచించాడు.

స్ముర్న బిషప్‌గా, పాలికార్ప్ లియోన్స్‌కు చెందిన ఇరేనియస్ (క్రీ.శ. 120-202)కు మార్గదర్శకుడు. ఇరేనియస్ అతని ఉపదేశాలను విన్నాడు మరి యు తన యొక్క అనేక రచనలలో అతని గురించి ప్రస్తావించాడు. స్ముర్న పట్టణంలో ఆయన బోధిస్తుండగా ఇరేనియస్ ఆకర్షించబడ్డాడు. పాలికార్ప్ గురించి చరిత్రకారుడు యూసేబియస్ (క్రీ.శ. 260/265 - క్రీ.శ. 339/340) తన రచనలలో ప్రస్తావించాడు.

### హతసాక్షిగా మరణం

రాజు యెదుట హాజరుకావలెనని పాలికార్ప్ నకు ఆజ్ఞఇవ్వబడింది. అప్పటికి అతడు వయోవృద్ధుడు. 86 సంవత్సరాల వయసుగల వాడై ప్రేమపూర్వకంగా నమ్మకముగా సేవచేసి స్ముర్నలోని సంఘమునకు బిషప్‌గా తన సంపూర్ణ జీవితాన్ని గడిపాడు. పారిపొమ్మని ఆయన మిత్రులు బ్రతిమాలారు. పాలికార్ప్ వారి సలహా తీసుకుని పట్టణమునకు వెలుపల ఉన్న గ్రామంలో ఒక గృహమందు ఆశ్రయం తీసికున్నాడు. కానీ, ఒక సేవకుడు పాలికార్ప్‌ను మోసగించి అతడు ఉన్న స్థలమును సైనికులకు తెలిపాడు. వారు భవనమును ఆవరించిన సమయంలో పాలికార్ప్ ఇంటి మీద ప్రార్థించుచున్నాడు. అతడు తప్పించుకుని యుండ వచ్చునుగాని అలా చేయలేదు. దానికి బదులుగా "ప్రభువు చిత్తము జరుగునుగాక" అని పలికాడు.

ఆ గవర్నర్ ఆయనతో స్నేహపూర్వకముగా మెలిగాడు. "నీ క్రీస్తును దూషించు. అప్పుడు నీవు విడిపింపబడతావు" అని గవర్నర్ అన్నాడు. ఈ వయోవృద్ధుడైన బిషప్ ఏమి చెప్పనైయున్నాడు? అని అందరూ ఆసక్తిగా నిలబడ్డారు. "86 ఏళ్లుగా నేను క్రీస్తుకు సేవ చేశాను, ఆయన నాకు ఏ కీడు చేయలేదు. నా రాజును, నా రక్షకుని ఎలా దూషించగలను?" అని అతడు పలికాడు.

పాలికార్ప్ ఇంటి మీదనుండి దిగి వచ్చి, మొదట సైనికులు కాస్త ఏదైనా తినేలా మరియు త్రాగేలా వారికి ఆహారము ఇచ్చాడు. సైనికులు అతనిని తీసుకొని పోకముసుపు మొదట మరొక గదిలో ప్రార్థించుకొనుటకు తనకు కొంత సమయమిమ్మని వారినడిగాడు. తన ముందున్న శ్రమలను భరింప శక్తినిమ్మని తన రక్షకునికి భారముతో వేడుకొన్నాడు పాలికార్ప్. కాని అన్నిటికంటే ముఖ్యముగా తాను ఎంతో ప్రియముగా ప్రేమించిన హింసింపబడుతున్న తన సంఘము నిమిత్తమై ప్రార్థించాడు. కఠినులైన సైనికులు తలనెరసిన బిషప్ ప్రార్థనను చూస్తూ అతని ప్రశాంతతను గమనించి వారు ఎంతో కదల్చబడ్డారు. వారు పాలికార్ప్ కొరకు ఒక గాడిదకు గంతలు కట్టి పట్టణములోనికి స్వారీ చేయించారు.

కొద్ది సమయము తరువాత గవర్నరు మరియు న్యాయాధికారి ఎదుట పాలికార్ప్ నిలువబడ్డాడు. మొదటగా "ఆయన నాకెన్నడునూ ఏ కీడు చేయలేదు. నన్ను రక్షించిన నా రాజును నేనెలా దూషింతును?" అని స్పష్టముగా గొప్ప స్వరముతో పాలికార్ప్ పలికాడు.

మరొక్కమారు గవర్నరు పాలికార్ప్‌ను రక్షించడానికి ప్రయత్నించాడు. క్రూర మృగముల ను గూర్చి కొయ్య మ్రానుపై కాల్చబడుటను గూర్చి చెప్పినప్పుడు ఆయనతో పాలికార్ప్ ఇలా బదులిచ్చాడు - "కాసేపు కాల్చే మంటను గూర్చి నీవు నన్ను భయపెట్టుచున్నావు. దుష్టులకై భద్రపరచబడిన నిత్యము కాలే అగ్ని ఉన్నదని నీకు తెలియదా?"

తన విశ్వాసమును విసర్జించునట్లు పాలికార్ప్‌ను ప్రోద్బలము చేయలేమని గవర్నర్ గ్రహించాడు. అక్కడ ఉన్న ప్రజలు ఉగ్రులై "అతనిని కొయ్యమ్రానుపై కాల్చుడి" అని అరిచారు. ఆజ్ఞ

జారీ చేయబడింది. పొలికార్ప్‌ను కొయ్యమ్రానుు దగ్గరకు తెచ్చారు. "ఆగండి" నన్ను కొయ్యమ్రానుకు బంధించి కట్టనవసరములేదు. మంటలో మధ్యన నిలుచుటకు నాకు క్రీస్తు బలమునిచ్చును" అని అతడు చెప్పాడు.

చివరిసారి పొలికార్ప్ దేవునికి మొఱపెట్టాడు. "సర్వశక్తిమంతుడవైన ప్రభువా, నీ కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మేము నిన్నెరుగుదుము. నీ అభిషిక్తుని శ్రమల పాత్రలో పాల్గొనుటకు నీ సాక్షులలో ఒకనిగా నుండుటకు నన్ను యోగ్యునిగా ఎంచినందుకు నేను నిన్ను స్తుతించుచున్నాను. నిత్యత్వం వరకు నీకే మహిమ కలుగును గాక! ఆమేన్!". ఆ తర్వాత నిప్పంటించబడింది. అప్పుడు (ఆ కాలములోని క్రైస్తవులు ఒకరితోనొకరు చెప్పుకొనిన ఉదంతము ఇది) ఒక అద్భుతము



జరిగింది. మంటలు పైకి లేచాయి. కాని మిణుకు మిణుకు మన్నట్లుగా ఆ మంటలు అతని దేహము చుట్టూ ఒక వలయమువలె ఏర్పడి తలవరకు చేరాయి. అక్కడ అగ్ని జ్వాలలు కిరీటముగా ఏర్పడ్డాయి. పొలికార్ప్ శత్రువులు విసిగిపోయారు. మంటలు అతనిని హతమార్చకపోతే, అతడు ఖడ్గము ద్వారా మరణించాలి. ఓ పదునైన కత్తిని అతని గుండెలో దూర్చగా పొలికార్ప్ మరణించాడు. మంటలు అతని దేహమును దహించివేసిన తర్వాత తోటి విశ్వాసులు అతని ఎముకలను తీసుకొని పూడ్చిపెట్టారు.

ప్రకటన గ్రంథములో స్ముర్న సంఘమునకు "మరణము వరకు నమ్మకముగా నుండుము మరియు నేను నీకు జీవకిరీటమునిచ్చెదను" అని వ్రాయబడింది. ఈ మాటలు పొలికార్ప్‌నకు చక్కగా వర్తిస్తాయి.

**ముగింపు**

స్ముర్నలో హతసాక్షి అయిన పొలికార్ప్ యొక్క జీవిత కథనం ఇది. అతడు నేటికీ క్రైస్తవ సంఘ చరిత్రలో హతసాక్షిగా ప్రత్యేకమైన స్థానం కలిగియున్నాడు. ఒక ప్రసిద్ధ బోధకునిగా మాత్రమే కాదు, క్రీస్తు సువార్తకు పూర్తిగా లోబడి, ఆయన మరణాన్ని అనుకరించాలని కోరుకున్న ఒక అమరవీరుడు కూడా. అన్యాయమైన గవర్నర్‌ను ఓపికతో జయించి అమరత్వపు కిరీటాన్ని పొందిన పొలికార్ప్ ఇప్పుడు అపొస్తలులతోను, నీతిమంతులతోను తండ్రియైన దేవుని మహిమ పరుస్తున్నాడు. క్రీస్తు కొరకై శ్రమలను అనుభవిస్తున్న క్రైస్తవ లోకానికి మార్గదర్శకం ఆయన జీవితం.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించ బడినది)**

– రూత్ వినయ్,
ప్రగతినగర్, హైదరాబాద్



# ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (ఈఐ)

ప్రస్తుత సమాజంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) గురించి తెలియని వారుండరేమో! అయితే, దీనితో పాటు మరో ముఖ్యమైన విషయమైన 'ఎమోషనల్ ఇంటెలిజెన్స్' (ఉద్వేగ ప్రజ్ఞ) గురించి కూడా అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం. ఎందుకంటే, మానవ సంబంధాలలో, వ్యక్తిగత అభివృద్ధిలో ఎమోషనల్ ఇంటిలెజెన్స్ (ఈఐ) కీలక పాత్ర పోషిస్తుంది. 'ఎమోషనల్ ఇంటెలిజెన్స్' అనే పదాన్ని 1985లో వేయిన్ లియోన్ పెయిన్ అనే ప్రముఖ వ్యక్తి పరిచయం చేశాడు. తరువాత, డానియల్ గోలెమన్ అనే అమెరికన్ సైకాలజిస్ట్ దీనిని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చాడు.

### 1. ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అంటే ఏమిటి?

"ఎమోషనల్ ఇంటెలిజెన్స్" అంటే, మన భావోద్వేగాలను మనం అర్థం చేసుకుంటూ, సందర్భానుసారంగా ఇతరుల భావాలను అర్థం చేసుకోవడమే.

### 2. భావోద్వేగాలను రెండు రకాలుగా విభజించవచ్చు

1. **పాజిటివ్ ఎమోషన్స్:** సంతోషం, ఆనందం, ప్రేమ, ఆశ
2. **నెగిటివ్ ఎమోషన్స్:** కోపం, విచారం, భయం, ద్వేషం

మనుషులు ప్రాథమికంగా చూపించే భావోద్వేగాలు సంతోషం, విచారం, కోపం, భయం మొదలైనవి. ఉదాహరణకు, కోపం గురించి చూద్దాం. మనపై ఉన్న అధికారి ఇంట్లో గొడవ జరిగిందనుకుందాం. ఆ కోపాన్ని మనసులోనే ఉంచుకొని, ఆఫీసుకు వచ్చిన తర్వాత మనపై ప్రదర్శించినప్పుడు, మనం మన ఇంట్లో ఉన్నవారి మీద లేదా మరొక చోట అకస్మాత్తుగా బద్ధలవుతాం. దీనివల్ల చాలా సమస్యలు తలెత్తుతాయి. కోపం ఒకరి నుండి మరొకరికి బదిలీ అవుతుంది. దీంతో వ్యక్తిగతంగా శాంతి, సమాధానం కరువవుతుంది.

### 3. ఈఐ లో ప్రాముఖ్యమైన నైపుణ్యాలు

ఈఐ వ్యక్తిగత అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మనం మన జీవితాలను సులభతరం చేసుకోవచ్చు. ఇఐలో ముఖ్యమైన నైపుణ్యాలు:

**ఎ)స్వీయ అవగాహన (Self-Awareness):** మన గురించి మనం అర్థం చేసుకోవడం, మన బలాలు, బలహీనతలు అంగీకరించడం. తీసుకునే నిర్ణయాల పట్ల సరియైన అవగాహన కలిగి ఉండడం.

**బి)స్వీయ నియంత్రణ (Self-Regulation):** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తనలో ఉన్న ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి సంబంధించిన సామర్థ్యం.

**సి)స్వీయ ప్రేరణ (Self-Motivation):** ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకొని, తనకు తానే సాధించాలని, ఆత్మవిశ్వాసం, నమ్మకముతో ముందుకు వెళ్లడం. ఆశావాద దృక్పథం కలిగి, నిబద్ధతతో ముందుకు వెళ్లడం.

**డి)సహానుభూతి (Empathy):** నిర్ణయాలను తీసుకునే సందర్భాలలో ఇతరుల భావాలను పరిగణలోనికి తీసుకోవడానికి సంబంధించిన సామర్థ్యమును సహానుభూతి అంటారు.

**ఇ)సాంఘిక నైపుణ్యాలు (Social Skills):** ఇతరులతో సంతృప్తికరమైన సంబంధాలు నిర్వహించడం, ఇతరులతో కొట్లాడకుండా, వారి ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోవడం, ఆలోచన కోణాన్ని అర్థం చేసుకోవడం, అభివృద్ధి చేయడం, స్నేహ భావాన్ని పెంపొందించు కోవడం.

ఈ నైపుణ్యాలను మన కృషి ద్వారా చాలా విజయవంతంగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఒక వ్యక్తిలో 80 శాతం ఉద్వేగ ప్రజ్ఞ ఉపయోగపడితే, 20 శాతం సాధారణ ప్రజ్ఞ మాత్రమే ఉపయోగ పడుతుంది.

### 4. యేసుక్రీస్తే మంచి మాదిరి

ఎమోషనల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకోవడంలో యేసుక్రీస్తు మంచి మాదిరి. ఆయన బోధనలు, ముఖ్యంగా కొండమీద ప్రసంగం (మత్తయి 5-7 అధ్యాయాలు), భావోద్వేగ జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడానికి అత్యంత గొప్ప ఉదాహరణ. ఆయన చూపించిన సహనమే మనం భావోద్వేగాలను నియంత్రించుకోవడం ఎంత ముఖ్యమో నిరూపిస్తుంది.

### 5. సమర్థవంతంగా భావోద్వేగాల నిర్వహణ

భావోద్వేగాలు మన జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. అవి మన నిర్ణయాలను, సంబంధాలను, మరియు సంప్రదింపులను ప్రభావితం చేస్తాయి. అందువల్ల, భావోద్వేగాలను నియంత్రించుకోవడం అనేది చాలా ముఖ్యమైన విషయం.

నియంత్రించుకొనుట అనగా ఎప్పుడు, ఎక్కడ, ఎట్లా, ఎంత అవసరమో అంత మోతాదులో ఉపయోగించే వివేకం కలిగి ఉండడం. 2 తిమోతి 1:7 ప్రకారం, ఇది స్వీయ నియంత్రణకు సంబంధించిన అంశం. ఇది మన భావోద్వేగాలను ఎటు తిప్పాలి మరియు అవి ఎలా పరిణమిస్తాయో అనేది తెలుసుకోవడంలో మనకు సహాయ పడుతుంది.

#### ఎ)పరిస్థితులపై భావోద్వేగాల ప్రభావం

ఉదాహరణకు, మన చుట్టూ గమనిస్తూ ఉన్నప్పుడు లేదా వార్తా పత్రికల ద్వారా తెలుసుకునేటప్పుడు చాలా వరకు భావోద్వేగాలను నియంత్రించు కోలేకపోవడం అనేది సాధారణం. ఈరోజు మనిషి తనకు తానే హాని కలుగ చేసుకోవడం, ఇతరులకు హాని కలిగి చేయడం దీనికి ప్రధాన కారణం.

#### బి)ఐక్యూ మరియు ఎమోషనల్ ఇంటెలిజెన్స్

ఏ పరిస్థితికైన ఇంటలిజెన్స్ ప్రజ్ఞ (ఐక్యూ) కంటే కూడ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ చాలా అవసరం. ఏదైనా విషయాలను ఎంతగా అర్థం చేసుకునే ప్రతిభ కలిగి ఉన్నామో అదే మన స్థితిని నిర్ణయించడంలో సహాయపడుతుంది. అందుకే, ఇంటెలిజెన్స్ ప్రజ్ఞ (ఐక్యూ) కంటే ఎమోషనల్ ఇంటెలిజెన్స్ గొప్పది.

#### సి) వ్యక్తిత్వ అభివృద్ధి

వీటన్నింటికి మూలం మన పర్సనల్ డెవలప్మెంట్ మీద ఆధారపడి ఉంటుంది. ఏ విధంగా భావోద్వేగాలను సమర్థంగా నియంత్రించాలి అనేది మన అభ్యాసంపై ఆధారపడి ఉంటుంది. నిజంగా, ఒక వ్యక్తి ఎలా స్పందిస్తారు, వారి భావోద్వేగాలను వారు ఎలా మార్చుకుంటారు, అన్నీ ఈ పర్సనల్ డెవలప్మెంట్ ప్రక్రియలతోనే ముడిపడి ఉంటాయి.

#### డి) భక్తుల జీవితాలలో భావోద్వేగాల నిర్వహణ

బైబిల్ గ్రంథంలో వ్రాయబడిన భక్తుల జీవితాలను ఆలోచించినట్లయితే, వారు దేవుని సన్నిధిలో

అనుదినము వారి పర్సనాలిటీ లేక ఎమోషన్స్‌ని సరిచేసుకోవడం జరిగింది.

### 6. విద్యార్థులు మరియు ఎమోషనల్ ఇంటెలిజెన్స్

విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఎన్నో సమస్యలు మరియు భావోద్వేగాలకు లోనవుతారు.

#### ఎ)విద్యార్థుల సమస్యలు

వారు అనుకున్నది అనుకున్న విధంగా జరగకపోతే, వారు ఒంటరితనాన్ని, ఒత్తిడిని అనుభవిస్తారు. ఇదే కాదు, ఏకాగ్రత లోపం, తోటి వారి ఒత్తిడికి లోనవడం, ఆందోళనతో సమయాన్ని సరిగ్గా వినియోగించు కోలేకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. విద్యార్థులు తరచుగా సరైన ప్రాధాన్యతలు చేసుకోలేకపోవడం, ప్లానింగ్ లేకపోవడం, తిరస్కారం, అతిగా ఆలోచించడం, ప్రోత్సాహం లేకపోవడం వంటి సమస్యలకు గురవుతుంటారు.

వీటితో పాటు, సంబంధాల సమస్యలు మరియు మొబైల్ ఫోన్ అడిక్షన్ కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ సమస్యలు వారి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి.

#### బి)భావోద్వేగాలు మరియు జెండర్ సమస్యలు

ఒక వ్యక్తి తన భావోద్వేగాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అంతేకాదు, ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవడమూ అవసరం. ఈ సందర్భంలో, ఎల్‌జిబిటిప్లస్ వంటి జెండర్ సమస్యలు కూడా విద్యార్థుల జీవితంలో ఒక ప్రధాన సమస్యగా ఉంటాయి. సమాజంలో ఎల్‌జిబిటిప్లస్ ఒక మానసిక సమస్యగా పరిగణించబడుతుంది. కనుక ఈ సమస్యలను అర్థం చేసుకోవడం, వారిని అంగీకరించడం ఎంతో ముఖ్యం.

#### సి)ఆధ్యాత్మికతలో యువత ప్రాముఖ్యత

దేవుడు అందరికీ ప్రభువు. యువ్వన విద్యార్థులను అర్థం చేసుకోవడం ద్వారా, వారిని క్రీస్తు వైపు ఆకర్షించడం సాధ్యమవుతుంది. సమాజంలో విచ్చలవిడితనం పెరిగిపోతున్న ఈ కాలంలో, యువతను ఆధ్యాత్మికంగా పటిష్టంగా ఉండేలా చేయడం అత్యంత అవసరం. ఆది 6:5 మరియు సామె 29:18లో, దేవోక్తి (దేవుని నిర్దేశాలు) లేకపోతే ప్రజలు కట్టుబాట్లు పాటించక తిరుగుతారని చెబుతున్నాయి.

#### డి) పాపం మరియు దాని నుండి విముక్తి

క్రీస్తు తన ప్రాణాన్ని మన కోసం అర్పించాడు, మనలను ప్రేమించి అంగీకరించాడు. ఎఫెసీ 5:2 ప్రకారం, మనం కూడా పాపాన్ని ద్వేషించి, పాపిని ప్రేమించి అంగీకరించాలి. యెహోవా యందు భయభక్తులు కలిగి ఉండటం ద్వారా చెడు పనులను అసహ్యించాలి. సామెతలు 8:13లో ఇది స్పష్టంగా చెప్పబడింది.

#### ఇ) యోసేపు జీవితం: ఆదర్శం

యోసేపు జీవితాన్ని పరిశీలించినప్పుడు, పాపం నుండి పారిపోవడం మరియు దేవునికి దగ్గరగా రావడం ఎంత ముఖ్యమో అర్థం అవుతుంది. ఆదికాండం 39:9 ప్రకారం, యోసేపు పాపం నుండి దూరంగా ఉండేందుకు చేసిన ప్రయత్నం, అందరికీ ఆదర్శం.

#### ఎఫ్) ఆత్మీయ ఎదుగుదల మరియు పటిష్టత

మనము రోజూ వాక్యధ్యానం, ప్రార్థన ద్వారా ఆత్మీయంగా ఎదగాలి. సహవాసంలో ఉండటం ద్వారా మనము శోధనలను అధిగమించగలం. దేవుని శక్తి విశ్వాసులకు అత్యవసరం. 1 కొరింథీ 2:18 ప్రకారం, దేవుడిచ్చిన జ్ఞానంతో మన భావోద్వేగాలను బ్యాలెన్స్ చేసుకుంటూ, సామర్థ్యం కలిగి ఉండాలి.

### 7. గ్రాడ్యుయేట్స్‌కు ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఎందుకు ముఖ్యం?

గ్రాడ్యుయేట్స్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేసుకుంటే, ఎలాంటి ఉద్యోగంలోనైనా, వ్యక్తిగత జీవితంలోనైనా, కుటుంబంలోనైనా, పరిచర్యలోనైనా విజయవంతంగా ఉండటానికి వీలవుతుంది.

* **ఉద్యోగంలో:** ఇతరులతో సమర్థవంతంగా పనిచేయడానికి, సమస్యలను పరిష్కరించడానికి, నాయకత్వం వహించడానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ముఖ్యం.
* **వ్యక్తిగత జీవితంలో:** మంచి సంబంధాలను ఏర్పరచుకోవడానికి, ఒత్తిడిని నిర్వహించు

కోవడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుంది.

***కుటుంబంలో:** కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలను నెలకొల్పడానికి, వారి భావాలను అర్థం చేసుకోవడానికి, కుటుంబాన్ని బలంగా ఉంచడానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ముఖ్యం. ముఖ్యంగా, భార్యాభర్తల మధ్య కూడా భావోద్వేగ నియంత్రణ చాలా అవసరం. నిశ్చలంగా ఉన్న నీటిలో ఒక రాయిని వేసినప్పుడు ఏర్పడిన చిన్న తరంగాలు దూర తీరాలకు వ్యాపించి పెద్దవిగా అవుతాయి. అలాగే, ఎమోషనల్ బ్యాలెన్స్ లేకపోవడం వల్ల చిన్నచిన్న సమస్యలు కూడా పెద్దవిగా మారతాయి.

మత్తయి 7:12 ప్రకారం, "మీరు ఇతరులతో ఎలాగు చేయాలని కోరుకుంటున్నారో, అదే విధంగా వారితో చేయండి" అని చెప్పబడింది. ఇది పరస్పరం గౌరవం, అర్థం చేసుకోవడం మరియు సహనం ద్వారా సంబంధాలను బలోపేతం చేస్తుంది.

***పరిచర్యలో:** ఇతరులను ప్రేమించడానికి, వారికి సహాయం చేయడానికి, సేవ చేయడానికి, వారి భావాలకు ప్రాముఖ్యతనివ్వడానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరం.

**బైబిల్‌లోని ఉదాహరణలు**

**ఎ)ఎస్తేరు:** కష్ట సమయాల్లో వివేకంతో నిర్ణయాలు తీసుకుని, సమస్యల నుండి బయటపడగలగడం ఎస్తేరు జీవితం నుండి నేర్చుకోవచ్చు.

**బి)రూతు మరియు నయోమీ:** వారి జీవితంలోని సవాళ్లు చాలా క్లిష్టంగా ఉన్నప్పటికీ, వారిలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్ కనిపిస్తుంది.

**సి)యోబు:** కష్టాల్లో దేవుణ్ణి నిందించకుండా, ఆశావాదం (ఆప్టిమిజం)తో ఉండటం చూస్తాం.

**డి)పేతురు:** దుడుకు పేతురును క్రీస్తు సంఘానికి రాయిగా మార్చాడు.

## 8. ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ)

ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది మన భావాలను, ఆలోచనలను అర్థం చేసుకోవడం, నియంత్రించడం, అలాగే ఇతరుల భావనలను గుర్తించడం, వాటికి సరిగ్గా స్పందించడం వంటి సామర్థ్యాలను సూచిస్తుంది. ఈ సామర్థ్యాన్ని కొలిచే ప్రమాణాన్నే "ఎమోషనల్ కోషెంట్" అని అంటారు.

## 9. ముగింపు

ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది మన జీవితాలలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి. ఇది మన భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, నియంత్రించుకోవడం మాత్రమే కాదు, ఇతరుల భావోద్వేగాలకు సానుభూతి చూపడం మరియు వారిని అర్థం చేసుకోవడం కూడా భాగమై ఉంటుంది. భావోద్వేగాలను నియంత్రించు కోలేక, అనేక సమస్యలతో బాధపడుతున్న వారిని దేవుని దగ్గరకు తీసుకురావడం ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌లో కీలకపాత్ర పోషిస్తుంది.

మనలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌ను పెంపొందించు కోవడానికి అత్యుత్తమ గ్రంథమైన, బైబిల్‌ను ఎక్కువగా చదవాలి. బైబిల్‌లోని విలువలు, బోధనలు మన భావోద్వేగాలను నిర్వహించడానికి, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, దేవుని ప్రణాళికలో మన జీవితాలను నిర్మించుకోవడానికి సహాయపడతాయి.

మన భావోద్వేగాలను సరిచేసుకుంటే, మన వ్యక్తిత్వం మరింత మెరుగుపడుతుంది. మనం బాగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం, మంచి సంబంధాలను ఏర్పరచుకోగలుగుతాం మరియు మన చుట్టుపక్కల వారికి సహాయపడగలుగుతాం. ఎమోషనల్ ఇంటెలిజెన్స్ మన జీవితాలలో సంతోషం, శాంతి మరియు సంతృప్తిని పెంచుతుంది.

## References:


1. Bible, Daniel Goleman (American psychologist)
2. Emotional intelligence by Preeti Kalpana



– వి. లిల్లీ తియోడరా

యల్‌బి నగర్ జోన్, హైదరాబాద్



కథానిక

# నీడ్స్ వర్సెస్ వాంట్స్

అమ్మా! నా రెడ్ డ్రెస్ టాప్ ఎక్కడ పెట్టావు. కాలేజీకి టైం అవుతుంది. తొందరగా వెతికి పెట్టు ఎక్కడుందో అని కేకేసింది సుకన్య అలమార ముందు నిలబడి తన బట్టల వైపు అయోమయంగా చూస్తూ. అవన్నీ ఒకదానికొకటి చుట్టుకు పోయి సిసెక్షన్ చేసినప్పుడు కనపడిన పేగుల్లా ఉన్నాయి అనుకుంది. తన కూతురికి కాలేజీకి వెళ్ళడానికి ఎక్కడ లేటవుతుందో అని ఆదుర్దాగా వంట పని ముగించి పరిగెట్టు కొచ్చింది వాళ్ళమ్మ సునీత.

ఏంటే ఈ బట్టలు. తీగలాగితే డొంక అంతా కదిలినట్లు. ఏదో ఒకటి లాగితే అన్నీ దబ్బున పడతాయి. ఇన్ని బట్టలు ఎందుకమ్మ, నీకు అవసరమైనవి వుంచుకొని మిగతావి తీసెయ్యి అంది సునీత. అమ్మా! రోజూ ఇవే మాటలు చెప్తావు. చూడటానికి ఇన్ని ఉన్నా, రోజూ వేసుకోవడానికి మంచివి లేవమ్మా అంది. అమ్మో! ఇదేం మాట సుకన్యా! మొన్న కాలేజీ జాయినింగ్ టైంలో పది జతలు కొన్నాం కదా? అంది వాళ్ళమ్మ. అమ్మా! ఏదో కొనాలని అదరా బదరా కొన్నామే గానీ, అవేమీ అంత బాగోలేవు. మా క్లాస్‌మేట్స్ ఎంత మంచి బట్టలు వేసుకుంటారో తెలుసా? వాళ్ళ చేతుల్లో కాస్ట్లీ ఫోన్స్, రకరకాల షూస్, శాండల్స్. నేనేమో వాళ్ళ మధ్యలో చాలా సాదాసీదాగా ఉంటాను. అమ్మా! ప్లీజ్ మంచి డ్రస్సులు కొంటావా? అంది సుకన్య.

నా వల్ల కాదు. నీ బట్టలకు ఉన్న అలమారలు కూడా సరిపోవడం లేదంటూ మాట్లాడుతూనే ఆరు రకాల రెడ్ కలర్ డ్రస్సులను వెతికి పెట్టింది. అమ్మా ఇవి కాదమ్మా వైట్ కాలర్ ఉన్న రెడ్ డ్రస్సు అంది సుకన్య. అమ్మా కూతుర్లు రెడ్ డ్రస్సును వెతికే ప్రక్రియలో ఉండగానే పక్కంటి అనిత అక్క పెరుగు తోడు పెట్టడానికి కాస్త పెరుగు కోసం సుకన్య ఉన్నవా? అంటూ లోపలికి వచ్చి ఆశ్చర్యపోయి, ఏంటి ఇవి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లాగా గుట్టలు గుట్టలుగా ఈ బట్టలు అంది నవ్వుతూ. ఆ మాటకు, అక్కా! ఎప్పుడెల్దాం సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కు. నాకు రెండు డ్రస్సులు కావాలి అంది. అయ్యో దేవా! అంటూ తల పట్టుకుంది సునీత. సాయంత్రం బైబిలు స్టడీకి వెళ్తున్నాను వస్తావా? అంది.

తీసికెళ్ళు... తీసికెళ్ళు అంది సునీత. నేను బైబిలు స్టడీకి వెళ్ళాలని నాకంటే మా అమ్మకే ఎక్కువ ఆశ అంటూ నవ్వుతూ సరే వస్తాను అంది అనితతో సుకన్య.

******

సాయంత్రం బైబిల్ స్టడీలో అనితక్క ఒక ప్రాక్టికల్ టాక్ లాగా "నీడ్స్ వర్సెస్ వాంట్స్" అనే టాపిక్ పైన మాట్లాడింది. అందరి నుండి సరైన సమాధానాలు రాబట్టడంలో అక్క దిట్ట. ఫిలిప్పీ 4:4-9 వచనాలు తీసుకొని వేటిపైన మనం ధ్యానముంచాలో వేటిపైన ధ్యాన ముంచకూడదో అనే విషయాలు చాలా వివరించింది. బైబిలు స్టడీ అయిపోయాక ఇంటికి వచ్చే దారిలో అక్కా! ఇదంతా నాకోసమే చెప్పావు కదా అంది. అలా కాదు సుకన్యా! నీకే కాదు మిగతా గర్ల్స్‌కు, నాకు అందరికీ అవసరమే. రియల్‌గా నేను వేరే టాపిక్ ప్రిపేర్ అయ్యాను గానీ దేవుడే ఈ టాపిక్ షేర్ చేసుకోమని చెబుతున్నట్లు అన్పించింది. అందుకే తీసుకున్నా.

అన్నట్లు సుకన్యా! మనము నిత్యావసరాలు, కోరికల మధ్య వత్యాసాన్ని తెలుసుకోవడం చాలా అవసరం. నిత్యావసరాలు అంటే ఉదాహరణకు ఆహారం, నీరు, గృహం, విద్య మరియు ఆరోగ్యం.

ఇవి తీసేయ్యడానికి వీలు లేదు. కోరికలు అనేవి మన జీవితాన్ని మెరుగుపరుస్తాయి. పెద్ద అవసరం లేదు. ఉదాహరణకు డిజైనర్ బట్టలు, లగ్జరీ కార్లు, విలువైన గ్యాడ్జెట్లు వంటివి. మనం దేవుని బిడ్డలుగా నిత్యావసరాలు ఏవో, కోరికలు ఏవో అర్థం చేసుకోవల్సిన అవసరముంది.

మనం కోరికలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన మన జీవితం అస్తవ్యస్తమవుతుంది. కోరికలకు అంతు అంటూ వుండదు. ఒక కోరిక తీరడంతోనే మన కోరికలు ఆగవు. కోరికలు గుర్రాల్లాంటివి. వేగంగా పరిగెట్టడమే వాటికి తెలుసు.

“ప్రాకారం లేక పాడైన పురం ఎంతో
తన మనసును అణచుకోలేని వాడును అంతే”

అని బైబిలు చెప్తుంది కదా అంది. అంటే మనం సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కు వెళ్ళాల్సిన అవసరం లేదు. ఉన్నవాటితో సర్దుకోమనే కదా నువు చెప్పున్నది అంది సుకన్య నవ్వుతూ. ఆమాటకు అనిత కూడా నవ్వింది. ఒకరి చేయి ఒకరు పట్టుకొని ఇంటి దారి పట్టారు. అక్కకు తన పట్ల ఉన్న ప్రేమకు, బాధ్యతకు మనసులోనే థ్యాంక్స్ చెప్పుకొంది సుకన్య. ఈ అక్క వల్లనే కదా నేను యేసుని సొంత రక్షకునిగా అంగీకరించింది అని గుర్తు చేసుకొని ఇంకా గట్టిగా అక్క చేయి పట్టుకొని నడిచింది సుకన్య.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

* * * * * *

# అద్భుతమైన అవకాశం!



దేవుడు మీకిచ్చిన తలాంతులను ప్రదర్శించేందుకు ఎదురుచూస్తున్నారా? అయితే, ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ మీ కోసమే పాటల పోటీని నిర్వహిస్తోంది! సెంట్రల్ తెలంగాణ ఇయు, ఇజియఫ్ నుండి ఉత్సాహవంతులైన గాయనీ గాయకులను ఆహ్వానిస్తుంది. సంగీతం ద్వారా ఆయనను మహిమపరచడానికి దేవుడు మీకు ఇచ్చిన ప్రతిభను ఉపయోగించుకోవడానికి ఇది మంచి అవకాశం.




ఈ అద్భుతమైన అవకాశాన్ని కోల్పోకండి!


**పోటీ వివరాలు**

1. మొదటి రౌండులో మీరు ఏ పాటనైన ఎంపిక చేసుకోవచ్చు (విద్యార్థి గీతావళి పాటలు తప్పనిసరి కాదు).
2. రెండవ రౌండ్‌లో, పోటీదారులు న్యాయనిర్ణేతల చాయిస్ అనుసరించి పాడవలసి వుంటుంది.

**మరిన్ని వివరాలకు**

**జి. గంగారావు,** సెక్రటరీ, ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్ – 9989951895
**సందీప్,** మెంబర్ – 9533592877

# అక్టోబర్ '24 పజిల్ - దానియేలు గ్రంథము (9-10 అధ్యాయాలు)




**అడ్డం**

2. వారు దేవుడైన యెహోవాకు విరోధముగా తిరుగుబాటు చేసినను ఆయన ఎటువంటి దేవుడైయున్నాడు?
5. వారు పాపముచేసి ఎటువంటి నడతలు నడిచారు?
9. మాదీయుడగు దర్యావేషు ఎవరి పైన రాజు అయ్యాడు?
10. శిథిలమై పోయిన ఆయన పరిశుద్ధ స్థలము మీదికి ఏమి రావాలి అని దానియేలు ప్రార్థిస్తున్నాడు?
12. ఎక్కడ జరిగిన కీడు మరి ఏ దేశములోను జరుగలేదు?
13. దేనిని అనుసరించి బుద్ధి తెచ్చుకొనునట్లు వారు దేవుడైన యెహోవాను సమాధానపరచుకొనక పోయారు?

**నిలువు**

1. ప్రధానాధిపతులలో ఎవరు తనకు సహాయము చేయవచ్చెను అని ఆ వ్యక్తి దానియేలుతో చెప్పాడు?
3. దర్శనమందు చూచిన అతి ప్రకాశమానుడైన ఆ మనుష్యుడు ఎవరు?
4. దానియేలు ఎన్ని వారములు గడచు వరకు సంతోషముగా భోజనము చేయలేక యుండెను?
6. తను బయలుదేరుచుండగానే ఏ దేశముయొక్క అధిపతి వచ్చును అని ఆ వ్యక్తి దానియేలుతో అన్నాడు?
7. వారు ఆయన మీద తిరుగుబాటు చేయుటను బట్టి వారిని ఆయన ఎక్కడికి తరిమాడు?
8. దానియేలు దర్శనమును చూచుట ద్వార తన సొగసు ఏమి ఆయెను?
10. ఇశ్రాయేలీయులందరు ఆయన ధర్మశాస్త్రము ను ఏమి చేసి ఆయన మాట వినక తిరుగుబాటు చేసారు?
11. ఆ అధిపతి ఏ గ్రంథమందు వ్రాసిన సంగతులు దానియేలుతో చెప్పును?

**- కె.కిరణ్ కుమార్,**
**స్టాఫ్, మహబూబ్‌నగర్**

✦✦✦✦✦✦✦✦

## సెప్టెంబర్ '24 పజిల్ - దానియేలు గ్రంథము (7-8 అధ్యాయాలు)

**అడ్డం**

3. రెండువేల మూడువందల దినములు
6. గ్రంథములు
9. మొదటి సంవత్సరమున
11. సత్యమును
12. నిత్యము
13. స్వబలము వలన
14. ఘోషను

**నిలువు**

1. ఊలయి
2. సముద్రము మీద
4. మూడు
5. దైవాధీనము వలన
7. సింహమును
8. ధవళముగ
10. అంత్యకాలమును
12. నివారణ చేయ

**విజేతలు:** 1. కె.బర్నబాస్, మంచిర్యాల 2. జ్యోతి గంగారాం, కొంపల్లి, 3. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి 4. కె.ఉదయ్ కుమార్, కోఠి జోన్

# THERE IS A FOUNTAIN

1.There is a fountain filled with blood,
Drawn from Immanuel's veins,
And sinners plunged beneath that flood
Lose all their guilty stains:
Lose all their guilty stains,
Lose all their guilty stains;
And sinners plunged beneath that flood
Lose all their guilty stains.

2. The dying thief rejoiced to see
That fountain in His day;
And there have I, though vile as he,
Washed all my sins away:
Washed all my sins away,
Washed all my sins away;
And there have I, though vile as he,
Washed all my sins away.

3. Dear dying Lamb, Thy precious blood
Shall never lose its pow'r,
Till all the ransomed church of God
Are safe, to sin no more:
Are safe, to sin no more,
Are safe, to sin no more;
Till all the ransomed church of God
Are safe, to sin no more.

4. E'er since by faith I saw the stream
Thy flowing wounds supply,
Redeeming love has been my theme,
And shall be till I die:
And shall be till I die,
And shall be till I die;
Redeeming love has been my theme,
And shall be till I die.

5. When this poor, lisping, stamm'ring tongue
Lies silent in the grave,
Then in a nobler, sweeter song,
I'll sing Thy pow'r to save:
I'll sing Thy pow'r to save,
I'll sing Thy pow'r to save;
Then in a nobler, sweeter song,
I'll sing Thy pow'r to save

**- William Cowper**

**UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH**

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)